WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శనివారం 20 సెప్టెంబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 264

పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.


## సగర్వంగా సూపర్-4కు..



- గ్రూప్-ఏ టాపర్‌గా టీమిండియా
- ఆసియా కప్ 2025లో టీమిండియా హవా
- వరుసగా మూడు మ్యాచ్‌లలో గెలుపు
- ఒమన్ పై 21 పరుగుల తేడాతో విజయం
- ఒమన్ ఓడినా.. అద్భుతమైన ప్రదర్శన

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా దుమ్మురేపుతోంది. వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచి హ్యాట్రిక్ విక్టరీ నమోదు చేసింది.

## గవర్నర్‌తో కజకిస్తాన్ రాయబారి భేటీ

**తెలంగాణ, కజకిస్తాన్ మధ్య కీలక ఒప్పందం**

హైదరాబాద్, సెప్టెంబరు19: భారతదేశంలోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్ సెప్టెంబర్ 18, 19 తేదీలలో హైదరాబాద్‌కు అధికారిక పర్యటనకు వచ్చారు. వాణిజ్యం, పెట్టుబడి,

2 లో

## 2002, 2025 జాబితాను పరిగణలోకి తీసుకోండి

- ఓటరు జాబితా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు19 (సాక్ష్యం): 2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని

2 లో

## మంటకలిసిన మానవత్వం

**వృద్ధురాలి మృతదేహాన్ని అడవిలో వదిలేసిన 108 సిబ్బంది**

నాగర్‌కర్నూల్, సెప్టెంబరు19 (సాక్ష్యం): సమాజంలో రోజురోజుకూ మానవత్వం మంటకలిసిపోతుంది. ఈ కోవలోనే ఓ వృద్ధురాలి మృతదేహాన్ని నట్టఅడవిలో 108 సిబ్బంది వదిలేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం ఈర్లపెంటకు చెందిన మండ్లి గురువమ్మ(29) అనే మహిళ

2 లో

## షూటింగ్‌లో ఎన్టీఆర్‌కు స్వల్ప గాయం

హైదరాబాద్,సెప్టెంబరు19 (సాక్ష్యం): యంగగ్ -టైగర్ ఎన్టీఆర్ గాయపడ్డారు. హైదరాబాద్‌లో ఓ యాడ్ షూటింగ్‌లో ఆయన కాలికి గాయమైంది. వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అయితే ఆది చిన్న గాయమే అని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సన్నిహిత వర్గాలు తెలిపాయి.

2 లో

# గడువు కోరుతాం

## సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

- కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు
- ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం
- కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి
- కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- సీఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్



న్యూఢిల్లీ,సెప్టెంబరు19 (సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం

మిగతా 2 లో..



## పెట్టుబడులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం

- తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి
- భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి
- హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర
- 2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు19(సాక్ష్యం): దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది

మిగతా 2 లో..



## సీబీఐకి అప్పగింత

**సీబీఐకి ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం**

### సీబీఐకి అప్పగించాలని ఆలోచన!

హైదరాబాద్, సెప్టెంబరు19 (సాక్ష్యం): గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు.

మిగతా 3 లో..

## కాంగ్రెస్‌లో చేరలేదు, కలిసి పనిచేస్తున్నా..

- రాజకీయాలను కేసీఆర్ భ్రష్టు పాటించారు
- పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందెవరు?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హైదరాబాద్,సెప్టెంబరు19(సాక్ష్యం): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో ఒకరైన స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన కామెంట్స్ చేశారు. హన్మకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో 36 మంది శాసన సభ్యులను

మిగతా 3 లో..



# మరణ శాసనమే

- ఆల్మట్టి ఎత్తు పెంచితే నోట్లో మన్నే
- తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతినడం ఖాయం
- కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాట్లాడని రేవంత్
- ఎమ్మెల్యేలను దొంగిలించడం నేరం కాదా?
- ఓట్ల చోరీ కంటే ఎమ్మెల్యేల చోరీ పెద్దది
- దమ్ముంటే వారితో రాజీనామాలు చేయించాలి
- రాహుల్ గాంధిది రెండు నాల్కల ధోరణి
- అరచేతిలో వైకుంఠం చూపించి..
- ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు
- మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు
- అభివృద్ధి అంటే బీఆర్ఎస్ పార్టీ
- మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,సెప్టెంబరు19 (సాక్ష్యం): కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్ ను నిలదీశారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం

మిగతా 3 లో..

## తుమ్మడిహట్టిపై హరీష్ అబద్దాలు

- అంచనాలే వయకుండానే బడ్జెట్ లెక్కలా
- అతి తెలివితేటలు వద్దని ఉత్తమ్ ఎద్దేవా

హైదరాబాద్, సెప్టెంబరు19 (సాక్ష్యం): తుమ్మడిహట్టి బ్యారేజ్, చేవెళ్ల-ప్రాణాహిత బ్యారేజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అబద్ధపు లెక్కలు కట్టిన హరీష్ రవు తీరుపై మంత్రి

మిగతా 3 లో..



# కుండపోత వాన

- అస్తవ్యస్తమైన జనజీవనం
- హైదరాబాద్‌లో దంచి కొడుతున్న వాన
- వరదల బారిన అనేక ప్రాంతాలు
- మరో మూడు రోజులు ఇదే పరిస్థితి
- పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం
- నాలుగు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ

హైదరాబాద్, సెప్టెంబరు19 (సాక్ష్యం): హైదరాబాద్‌లో కుండపోత వాన పడుతోంది. హయత్ నగర్ ఎల్బీ నగర్ ప్రాంతాల్లో పడుతున్న వానకు జనజీవనం అస్తవ్యస్తమైంది. ఏకదాటిగా అరగంట నుంచి జోరు వాన దంచి కొడుతోంది. హైదరాబాద్‌లో కుండపోత వర్షాలతో నగరంలోని అనేక ప్రాంతాలు వరదల బారినుండి తట్టుకోలేకపోయాయి.

మిగతా 3 లో..

## నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

- వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి
- అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

హైదరాబాద్,సెప్టెంబరు19 (సాక్ష్యం): నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో

మిగతా 3 లో..



# సంపాదకీయం

## అప్పుల ఊబినుంచి బయటపడేదెలా ?

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ది పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్దిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ది పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

## మంటకలిసిన మానవత్వం

మొదటిపేజీ తరువాయి..

గత పది రోజుల క్రితం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లింది. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి మహబూబ్ నగర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ కూడా పరిస్థితి చేయి దాటిపోవడంతో తీవ్ర అనారోగ్యంతో గురువమ్మ గురువారం సాయంత్రం మరణించింది. కాగా మృతదేహాన్ని 108 అంబులెన్స్ లో తీసుకువచ్చిన సిబ్బంది ఫరహాబాద్ చౌరస్తా వద్ద అడవిలో సాయంత్రం 6 గంటలకు వదిలి వెళ్లారు. అక్కడి నుంచి తమ స్వగ్రామమైన ఈర్లపెంటకు మృతదేహాన్ని ఎలా తీసుకువెళ్లాలి అన్నది అర్థం కాక రాత్రి అంతా మృతదేహం వద్ద రోదిస్తూ ఉండిపోయారు. ప్రభుత్వ వాహనమే కదా మా పెంటలో వదిలి పెట్టాలని వైద్య సిబ్బందిని వేడుకున్న పట్టించుకోకుండా అడవిలో వదిలిపెట్టి వెళ్ళిపోయారని చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో మేము నిద్రలో ఉండగా మృతదేహాన్ని ఇలా అడవిలో వదిలి వెళ్ళడం ఏంటని చెంచులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఐటీడీఏ అధికారులకు శుక్రవారం ఉదయం నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో ఆటోలో మృతదేహాన్ని ఈర్లపెంటకు తీసుకెళ్లామని చెంచులు పేర్కొన్నారు.




# పెట్టుబడులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం




మొదటిపేజీ తరువాయి..

తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 'రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబద్ ముందు వరుసలో ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# గడువు కోరుతాం

మొదటిపేజీ తరువాయి..

బీఆర్‌ఎస్‌కే వెళ్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు- లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. -టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు-రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు- చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్‌ఆర్‌ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు.
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ- ఏర్పాటు- చేస్తాం.
హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు.
ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ- అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఓట్ చోరి కంటే ఎమ్మెల్యేల చోరి పెద్ద నేరం అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల చోరిపై మాట్లాడకపోవడం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని.. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయిస్తేనే ఓట్ చోరిపై మాట్లాడే నైతిక అర్హత ఉంటుందన్నారు. ఓట్ చోరీపై గొంతు చించుకుంటున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, తెలంగాణలో తమ పార్టీ చేసిన ఎమ్మెల్యేల చోరీపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఓట్ల చోరీ ఒక నేరమైతే, ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను దొంగిలించడం అంతకంటే పెద్ద నేరమని, అది ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి సిగ్గు,శరం ఉంటే బీఆర్‌ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పుడే ఆయనకు ఓట్ల చోరీ గురించి మాట్లాడే నైతిక అర్హత ఉంటుందని స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యం గురించి పాఠాలు చెప్పి, గల్లీలో అదే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి వెన్నతో పెట్టిన విద్య అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతూ ఈవీఎంల ట్యాంపరింగ్, ఓట్ల దొంగతనం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న రాహుల్ గాంధీకి,



తెలంగాణలో ఆయన పార్టీ చేస్తున్న ఎమ్మెల్యేల దొంగతనం కనిపించకపోవడం కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏలో ఉన్న ద్వంద్వ ప్రమాణాలకు , రాహుల్ గాంధీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం అని విమర్శించారు. బీఆర్ఎస్ సిద్ధాంతాలు కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించి తెలంగాణ ప్రజలు గెలిపించిన పది మంది ఎమ్మెల్యేలను అధికార మదం, డబ్బును ఎరగా చూపించి కాంగ్రెస్ లో చేర్చుకోవడం అనైతికం, సిగ్గుమాలిన చర్య కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజా తీర్పును కాలరాసి కాంగ్రెస్ చేసిన సిగ్గుమాలిన చర్య ఓట్లను దొంగిలించడం కంటే ఘోరమైన నేరం అన్నారు. ఓట్ చోరీ గురించి మాట్లాడే ముందు, తెలంగాణలో కాంగ్రెస్ చేసిన ఎమ్మెల్యేల చోరీపై సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజాతీర్పును అపహాస్యం చేసి సంతలో పశువుల్లా తెలంగాణ లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన తీరుపై భారత్ జోడో న్యాయ్ యాత్ర చేసిన రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలన్నారు కేటీఆర్.
ఫిరాయింపులతో తెలంగాణ ప్రజలకు ఆయన ఏం సందేశం ఇస్తున్నారో చెప్పాలన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే, పార్టీ మారిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. ఎవరి బలం ఏంటో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించకుండా రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు అనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు రాజకీయాలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, సరైన సమయంలో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ హెచ్చరించారు.

## గవర్నర్‌తో కజకిస్తాన్ రాయబారి భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఆరోగ్య సంరక్షణ, విద్య, పునరుత్పాదక ఇంధనం, కనెక్టివిటీ రంగాలలో కజకిస్తాన్ రిపబ్లిక్-తెలంగాణ రాష్ట్రం మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.తన పర్యటన సందర్భంగా, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో ఆయన కలుసుకున్నారు. ఈ సమావేశంలో, తెలంగాణ-కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులలో జరుగుతున్న పరిణామాలను గవర్నర్ వివరించారు. కీలక రంగాలలో సహకారం కోసం ఉన్న అపారమైన అవకాశాలను ఆయన వివరించారు. అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్‌ను ఆయన సందర్శించారు. నగరంలోని ప్రముఖ సంస్థలు, కార్పొరేషన్ల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహించారు.
ప్రయోగశాలలు %-% ఔషధ సహకారాన్ని పెంపొందించడానికి కజకిస్తాన్‌లో యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్స్ (%ఫ్రా×%) తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంపై చర్చలు జరిపారు. హైదరాబాద్‌ను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా గుర్తించడం, అపోలో హాస్పిటల్స్, %ఖ×మీ% హాస్పిటల్స్, నెఫ్రోప్లస్ ప్రతినిధులతో రాయబారి కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు. వైద్య విద్య, చికిత్స, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలలో భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లడంలో కజకిస్తాన్ ఆసక్తిగా ఉందని తెలిపారు. ప్రాజెక్ట్ ద్వారా %దీ=% గ్రీన్స్‌ను కూడా సందర్శించారు. అక్కడ స్థిరమైన లగ్జరీ గృహాల అభివృద్ధితో ఆయన బాగా ఆకట్టుకున్నారు. కజకిస్తాన్‌లో ఇటువంటి నమూనాలను ప్రతిబింబించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. దేశంలో ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.
అనంరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా, చార్మినార్, మక్కా మసీదు, చౌమొహల్లా ప్యాలెస్‌తో సహా హైదరాబాద్‌లోని అనేక ఐకానిక్ ల్యాండ్‌మార్క్‌లను ఆయన సందర్శించారు, తెలంగాణ గొప్ప వారసత్వం, సంప్రదాయాలను ఎంతగానో ఆకట్టుకున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో ఒక ప్రత్యేక సందర్భం ఏమిటంటే, భారతదేశంలోని కజకిస్తాన్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్, హైదరాబాద్‌లోని కజకిస్తాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌లను %+వీ=% హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఘనంగా సత్కరించింది. తన పర్యటనను ముగించిన ఆయన, హైదరాబాద్‌లో తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి ఆయన తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుదిరిన ఒప్పందాలు విజయవంతమైన ఫలితాల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. బహుళ రంగాలలో తెలంగాణతో సహకారాన్ని పెంపొందించడంలో కజకిస్తాన్ బలమైన ఆసక్తిని పునరుద్ఘాటించారు. ఈ సంబంధాలను మరింత ఏకీకృతం చేయడానికి, విస్తరించడానికి త్వరలో హైదరాబాద్‌కు తిరిగి రావాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## 2002, 2025 జాబితాను పరిగణలోకి తీసుకోండి

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేటగిరీ ఎ-లో 2002, 2025 రెండింటి జాబితా లోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని, ఈ చర్య స్పష్టంగా సరి పోలిన కేటగిరీగా పరిగణిస్తామని తెలిపారు. కేటగిరీ బి-2002 జాబితాలో పేరు లేదు, కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని, అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటి సమర్పించాలని తెలిపారు .కేటగిరీ సి లో 2002 జాబితాలో పేరు లేదు, వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుంచి 2002 మధ్య (తద్వారా 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు) అటువంటి వారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ మర్పించాలని తెలిపారు. కేటగిరీ డి- 2002లో పేరు లేదు, 2004 తరువాత జన్మించినవారు కానీ, 2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్, తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడుపులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పిల్లలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు.

## షూటింగ్‌లో ఎన్టీఆర్‌కు స్వల్ప గాయం

మొదటిపేజీ తరువాయి..

ఎన్టిఆర్‌కు గాయమైందని తెలియగానే ఆయన త్వరగా కోలుకోవాలని అభిమనులు సోషల్‌మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టిఆర్ ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే -టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందనుంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.



# కాంగ్రెస్‌లో చేరలేదు, కలిసి పనిచేస్తున్నా..

మొదటిపేజీ తరువాయి..

పార్టీలో చేర్చుకొని అందులో ఇద్దరికీ మంత్రి పదవి కూడా ఇచ్చారని కడియం శ్రీహరి గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతో కలిసి పనిచేయడం ద్వారా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని కాంగ్రెస్‌తో నడవడం జరుగుతుందని కడియం క్లారిటీ ఇచ్చారు. గత పదిహేను సంవత్సరాలుగా స్టేషన్ ఘాన్ పూర్ నియోజకవర్గానికి జరిగిన అన్యాయాన్ని కొంతైనా పూడ్చవచ్చని కాంగ్రెస్‌తో పని చేస్తున్నానని, ఉపముఖ్యమంత్రిగా ఉన్నని రోజులు నియోజకవర్గంలో అడుగుపెట్టలేదని కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ డిల్లీలో ఉన్న తనను పిలిచి ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చారని ఆయన తెలిపారు. రాజకీయ వ్యవస్థను కేసీఆర్ భ్రష్టు పట్టించారని కడియం శ్రీహరి ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో వివిధ పార్టీల నుంచి 36 మంది ఎమ్మెల్యేలను బీ ఆర్ఎస్‌లో చేర్చుకున్నారని అందులో శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డికి మంత్రిపదవులు ఇచ్చారని కడియం గుర్తు చేశారు. ఆనాడు కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని ఎవరితో రాజీనామా చేయించలేదని తెలిపారు.

సభ్యత్వం రద్దు కాలేదని కడియం అన్నారు. అధికారం కోల్పోయిన తరువాత ఫాం హౌస్‌కు పరిమితమైన కేసీఆర్‌కు ఇప్పుడు రాజకీయాలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. మీరు చేస్తే సంసారం.. మరొకరు చేస్తే వ్యభిచారమా అని ఘాటుగా స్పందించారు. కేసీఆర్ తెలంగాణాను ఆగమం చేశారని కడియం ఆరోపించారు. నేను రాజకీయాల్లో ఎవరికీ పాదాభివందనం చేయలేదని.. నీతి.. నిజాయితీతో రాజకీయాల్లో ప్రజల కోసం పని చేస్తున్నానని అన్నారు.పార్టీ మారారని బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లిందని కోర్టు మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పిందే తప్ప, సభ్యత్వాన్ని రద్దు చేయమని చెప్పలేదని కడియం శ్రీహరి అన్నారు. స్పీకర్ తనకు వివరణ ఇవ్వాలని నోటీస్ ఇచ్చారనీ వివరణ ఇచ్చే సమయంలో ఉందని కడియం చెప్పారు. ఏదీ ఏమైనా స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు పార్టీ ఫిరాయింపులకు కడియం శ్రీహరి వ్యతిరేకమని, వ్యక్తిగతంగా ఫిరాయింపులను సమర్థించబోనని కడియం అన్నారు. కానీ నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి కోసం తప్పని పరిస్థితుల్లో పార్టీ మారాల్సి వస్తుందని కడియం చెప్పారు. నేను పార్టీలో ఉన్నాననే స్పీకర్ చెబుతానని కడియం చెప్పారు.మెడిసిన్ చదువుకొని కొంతమంది సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని కడియం మండిపడ్డారు. రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. రాజకీయ విమర్శలు ఉండాలే కానీ వ్యక్తిగత విమర్శలు ఉండకూడదని పరొక్షంగా రాజయ్యకు చురకలంటించారు. నాకు బూతులు వచ్చు.. మాటలు వచ్చు, పుట్టింది అదే కాలనీలోనేనని కడియం అన్నారు. తాను మాట్లాడేందుకు సభ్యత, సంస్కారం అడ్డు వస్తుందని తెలిపారు. వాళ్ళ వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. 15 సంవత్సరాలు అధికారంలో ఉండి చిలిపి పనులు, దళిత బంధు, బి ఫాం అమ్ముకున్న వ్యక్తులతో విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజయ్యపై మండిపడ్డారు. స్టేషన్ అభివృద్ధికి సీఎం చొరవ తీసుకున్నారన్నారు కడియం. 148 కోట్లు దేవాదుల ఉప కాల్వల కోసం నిధులు ఇచ్చారన్నారు. దీనివల్ల చివరి ఆయకట్టు వరకు గోదావరి నీళ్లు వెళున్నాయని వివరించారు. తొలిసారి అనేక చెరువులు నింపుకున్నామని సవరించిన 1015 కోట్లతో ప్యాకేజీ 6తో రిజర్వాయర్లు, చెరువులు నింపనున్నామన్నారు. గోదావరి జలాలతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీళ్లు ఇస్తామన్నారు. ఇదంతా కాంగ్రెస్ వల్ల సాధ్యమైందని తెలిపారు. స్టేషన్ ను ఎడ్యుకేషన్ హబ్ చేయాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైందని కడియం తెలిపారు.

# సీబీఐకి అప్పగింత

మొదటిపేజీ తరువాయి..

దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్



గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# తుమ్మడిహట్టిపై హరీష్ అబద్దాలు

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రూ.35 వేల కోట్లు ఖర్చు అవుతుందని, 4.47 లక్షల ఎకరాలకు ఆయకట్టు అందుతుందని హరీష్ రావు చేసిన ప్రకటన అసత్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితిలో హరీష్ రావు అంచనాలు ఎలా చెబుతారు? ఇది ఆయన అతితెలివి తేటలకు అద్దం పడుతున్నట్లే అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హరీష్ రావు చేస్తున్న 35 వేల కోట్ల వ్యయం, 4.47 లక్షల ఎకరాల ఆయకట్టు- ప్రకటనలు అవాస్తవమని, ఇవి పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతోనే చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసిన వెంటనే అధికారికంగా ప్రకటిస్తుంది. కానీ హరీష్ రావు లాంటి నేతలు అసత్య ప్రచారం చేయడం తగదు. తెలంగాణ సమాజం ఇలాంటి వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి‘ అని మంత్రి హెచ్చరించారు. తన ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని, ముఖ్యంగా రైతు సంక్షేమం పట్ల కట్టు-బడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు.




# కుండపోత వాన

మొదటిపేజీ తరువాయి..

బల్కంపేట అండర్‌పాస్‌లో వరద నీటిలో చిక్కుకుని ఒకరు మృతి చెందగా, హబీబ్ నగర్‌లో మామా అల్లుళ్లు వరదనీటిలో కొట్టుకుపోయి మృతి చెందారు. ముషీరాబాద్‌లో మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. వర్షాల కారణంగా నగరంలో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి జనజీవనం స్తంభించిపోయింది. మురుగు కాలువలు నిండి ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. ఈ వర్షాలతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వరద నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌లు వస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ మండలం గూడూరు వద్ద చిన్నేటి వాగులో వరద ఉప్పొంగి ప్రవహిస్తున్న సంఘటనలో ఒక యువకుడు కొట్టుకుపోయాడు. భారీ వర్షాల కారణంగా వాగులో వరద పెరిగి, లెవెల్ బ్రిడ్జి పైకి నీరు చేరింది. ఈ బ్రిడ్జిని దాటుతున్న సమయంలో యువకుడు వరద నీటిలో కొట్టుకుపోయాడు. ఈ ఘటన తీవ్రమైన ప్రమాదాన్ని హెచ్చరిస్తుంది. వాగుల ద్వారా ప్రయాణించే ముందు వాటి నీటిమట్టం గురించి జాగ్రత్త వహించాలని అధికారులు సూచిస్తున్నారు. యువకుడిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టడం జరుగుతోంది.

కాగా ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడ్రోజులపాటు ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇవాళ నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్ కర్నూల్ ఈ నాలుగు జిల్లాలకూ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాల ఉపసంహరణ అక్టోబర్ మొదటి వారంలో ఉంటుందని తెలిపింది. ఇటీవల హైదరాబాద్ మహానగరంలో ఆకస్మికంగా మేఘాలు గర్జిస్తుండటంతో కుండపోత వానలు పెరిగాయి. రహదారులు కాలువలుగా, కాలనీలు చెరువుల మాదిరి తలపిస్తున్నాయి. లోతట్టులో ఉన్న ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఆదివారం దురదృష్టవశాత్తు ముగ్గురు వ్యక్తులు నాలాల్లో గల్లంతయ్యారు. ఎవరైనా గల్లంతైయిన 24 గంటల అనంతరం మృతి చెందినట్లుగా అధికారికంగా ధ్రువీకరిస్తున్నారు. తక్కువ టైంలో ఎక్కువ వర్షం కురవడం ఒక సమస్య అయితే నాలాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం మరో కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నగరంలోని నివాసాల్లో వరద ఇంకడం లాంటి ఏర్పాట్లు ఎక్కడా లేవు. ఇళ్లపై కురిసిన వర్షపు నీరు నేరుగా రోడ్ల మీదకే వస్తోంది. మొత్తం కలిసి ఏరులై ఉధృతంగా ప్రవహిస్తోంది. మరోవైపు అవసరాలకు సరిపడా వరద కాలువల నిర్మాణాలు లేవు. ఉన్నవాటిలో పూడిక తీయకపోవడం వల్ల ఆక్రమణలు పెరిగిపోవడంతో అవి చిన్నగా మారిపోయాయి.

## నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ-వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు- చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ మొబైల్ మెసేజ్‌ల రూపంలో సందేశాలు పంపాలని ఆదేశించారు. తీవ్రత అధికంగా ఉన్నప్పుడు అత్యవసరం అయితేనే బయటకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని అధికారులకు సూచించి, తాగునీటి సరఫరా అయ్యే సమయంలో కచ్చితంగా మంచి నీటి నాణ్యతను పరీక్షించాలలని పేర్కొన్నారు. ఎక్కడ తాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. బస్తీలు.. లోతట్టు- ప్రాంతం మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నగర ప్రజలు ఇలాంటి పరిస్థితులలో మ్యాన్ హోల్ మూతలు తెరవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. హైడ్రా, జిహెచ్ఎంసి, పోలీసు, ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలి అని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

Telangana Real Estate Regulatory Authority, DTCP Building, Ground Floor, 640, AC Guards, Masab Tank, Opp: PTI Building. Hyderabad
C.C. No. 524/2025/TG RERA

Between:
**B V Santosh Kumar** ...Complainant
AND
1. M/s Krithika Infra Developers, Rep.by
2. Mr. Doomavath Gopal, Director
3. Mr. Doomavath Srikanth, CEO
4. Smt. Radha Bukya, Managing Director
5. Doomavath Shashikanth, Executive Director
...Respondent (s)

**To (Respondents):**
**1. Radha Bhukya and D. Shashikanth** M/s. Krithika Infra Developers, Door No: 314, 3rd Floor, Beside Bahar Biryani Cafe, Opp: HP Petrol Pump, LB Nagar X Road, Hyderabad - 500074.
**2. D. Srikanth and D. Gopal** H.NO. 7-67, GVR Colony, Tatiannaram Village, Abdullapurmet Mandal, Raga Reddy District.

Whereas, when the case was called for hearing on **18.09.2025,** there was no representation on behalf Of Respondents. Hence, this Hon'ble Authority has ordered for issuance of fresh notices.
Take notice that the above case stands posted to **24.10.2025 at 11.00** am for your appearance.
You are hereby directed to attend either in person or through your authorized repre-sentative/ Advocates, with all relevant documents, if any, on that day as the above complaint stands posted for arguments before the AUTHORITY, failing which, this Authority, will pass ex-parte orders, based on the material available on record.Dated this the 18th day of September, 2025.

// BY ORDER OF TG RERA //
**Through Complainant,**
**Mr. B V Santosh Kumar / 9999755915**
**(Complainant in CC No. 524)**

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया Central Bank of India
**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఇం.నం. 6-1045/1/బి - హన్మకొండ, కె ఎల్ ఎన్ రెడ్డి కాలనీ 506001, జిల్లా. హన్మకొండ, తెలంగాణ రాష్ట్రం పిన్: 506001.
Mail :recvwararo@centralbank.co.in, Website: www.centralbankofindia.co.in
RO/WARARO/RECV/2025-26/ Date 17-09-2025

**[రూల్ 8 (1)] సర్ఫేసి రూల్ కింద స్వాధీన నోటీసు**

అయితే, **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్ వరంగల్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సెక్షన్ 13 (2) మరియు 13 (12) రూల్ 3తో చదువబడు అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీత: 1. శ్రీ లావుడ్య భద్రు,** చిరునామా: 18-247/7-3, శాంతినగర్, నర్సంపేట్, వరంగల్ తెలంగాణ పిన్: 506 132. **సహ-రుణగ్రహీత: 2. శ్రీమతి కాంతమ్మ,** చిరునామా: 8-247/7-3, శాంతినగర్, నర్సంపేట్, వరంగల్ తెలంగాణ పిన్: 506 132. **గ్యారంటర్: శ్రీ ధరావత్ రవీందర్,** ఇం.నం. 113-1-73, ముగ్దుంపుర తాండా చన్నమపేట్, నర్సంపేట్, వరంగల్ రూరల్ 506332 వారిని బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం రూ. రూ. 558407.44 (ఐదు లక్షల యాభై ఎనిమిది వేల నాలుగు వందల ఏడు మరియు నలభై నాలుగు పైసలు) (ఇది 19.06.2025 నాటికి చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీని సూచిస్తుంది, 19.06.2025 నుండి నేటి వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలని కోరుతూ **19.06.2025**న డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.
రుణగ్రహీత 17.09.2025 నాటికి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం **రూ. 558407.44** (ఐదు లక్షల యాభై ఎనిమిది వేల నాలుగు వందల ఏడు మరియు నలభై నాలుగు పైసలు) చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13 (4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి దిగువ సంతకందారు క్రింద వివరించిన ఆస్తిని **17 సెప్టెంబర్ 2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.
రుణగ్రహీత మరియు హామీదారుడు, ముఖ్యంగా ప్రజలు ఈ ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఈ ఆస్తితో జరిగే ఏదైనా లావాదేవీకి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **రూ. 558407.44** (ఐదు లక్షల యాభై ఎనిమిది వేల నాలుగు వందల ఏడు మరియు నలభై నాలుగు పైసలు) (ఇది **19.06.2025** నాటికి చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీని సూచిస్తుంది), **19.06.2025** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలలోబడి ఉంటాయి.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీతల దృష్టిని దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.

**స్థిరాస్తి వివరాలు: ఐటమ్ నం 1: ఆల్ దట్ పార్ట్ అండ్ పార్సెల్ ప్రాపర్టీ షెడ్యూల్**

| క్ర. సం. | సర్వే నం/ ఖాతా నం/ ఇంటి నం | విస్తీర్ణం/ల్యాండ్ ఏరియా/ బిల్డింగ్ | లొకేషన్ ఉప జిల్లా/ సరిహద్దులు జిల్లా/ గ్రామం/మున్సిపాలిటీ, | సరిహద్దు |
|---|---|---|---|---|
| 1 | సర్వే నం. 330 వార్డ్ నం. 18 ఇం.నం. 18-247-7-3 దగ్గరి ప్లాట్ | విస్తీర్ణం 162 చ.గజాలు లేదా 135.5 చ.మీటర్లు | నర్సంపేట్ గ్రామ పంచాయతీ నర్సంపేట్ వార్డ్ | ఉత్తరం: గనుకు కుమరమ్మ, మర్యా మరియు సంకేతి లక్ష్మి ప్లాట్ 59 1/2 చదరపు గజాలు లేదా 18.1 చదరపు మీటర్లు, దక్షిణం: కక్రేవుల సాంబలక్ష్మి ఓపెన్ ప్లాట్ మరియు ఇల్లు 62 చదరపు గజాలు 19.1 చదరపు మీటర్లు, తూర్పు: గినుకల కుములు భవనం 23 చదరపు గజాలులేదా 7 చదరపు మీటర్లు, పశ్చిమం: టి డి పార్టీవారి ఓపెన్ ప్లాట్ 25 చదరపు గజాలు లేదా 7.6 చదరపు మీటర్లు. |

డాక్యుమెంట్స్ వివరాలు

| క్ర.సం. | తేదీ | వివరాలు |
|---|---|---|
| 1 | 18-09-2001 | ఒరిజినల్ సేల్ డీడ్ నం. 2743/2001 |

(అధీకృత అధికారి)
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# మరణ శాసనమే

మొదటిపేజీ తరువాయి..

ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యం అవుతుంటే పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ చూస్తూ



ఊరుకోవడం దారుణమన్నారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కూడా పడావు పడుతుందన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీ-ఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే 70 వేల కోట్లు- ఖర్చు చేయడంతో పాటు- లక్షా 30 వేల ఎకరాలను భూమిని సేకరిస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం చెపుతుందన్నారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలోమీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు- జరిగిన అన్యాయాన్ని సరిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కు కల్పతరువు, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు చేసింది చిల్లర,డొల్ల, దుర్మార్గ ప్రచారమే అన్న సత్యాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటి-కై-నా తెలుసుకోవాలని కేటీ-ఆర్ విజ్ఞప్తి చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని కేటీ-ఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్- 2 ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందన్నారు. . ఎత్తు పెంపుతో మన రైతాంగ హక్కులు దెబ్బతింటాయని వాదించి స్టే తెచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పోరాటాన్ని కొనసాగించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఆ స్టే కొనసాగేలా చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉండగానే కర్ణాటక సర్కారు ఇంత దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని కేటీ-ఆర్ నిలదీశారు.

కర్ణాటక ప్రభుత్వ నిర్ణయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వెంటనే స్పందించి సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటించారని, కానీ రేవంత్ మాత్రం ఇంకా మొద్దు నిద్ర వీడలేదని కేటీ-ఆర్ విమర్శించారు. మహారాష్ట్ర మద్దతు కూడగట్టు-కుని సుప్రీంలో పోరాడాల్సిన బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రిపై ఉందన్న కేటీ-ఆర్, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేసీఆర్ పక్క రాష్ట్రాల సిఎంలతో స్వయంగా మాట్లాడి, అభ్యంతరాలను తొలగించి ప్రాజెక్టును పూర్తిచేశారని చెప్పారు. అయితే తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలన్న చిత్తశుద్ధి రేవంత్ కు లేకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును బలిపెట్టి గోదావరి జలాలను ఏపీకి ధారాధత్తం చేస్తున్న ఇప్పుడు కృష్ణా జలాలను కర్ణాటకకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు జీవనదులపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్న ఈ దుర్మార్గ జలదోపిడీకి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడంతో పాటు- రైతులతో కలిసి బీఆర్ఎస్ మహోద్యమాన్ని నిర్మిస్తుందని స్పష్టం చేశారు. అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు.

హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.ఐసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోదీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిందని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నం-2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500074
ఫోన్ నం-040-49501072 మొబైల్: 7625079163 ఇమెయిల్: lbnagar@canfinhomes.com CIN No. L85110KA1987PLC00869

**అనుబంధం- IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి] స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**
ఇందుమూలముగా సాధారణ ప్రజలకు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎల్ బి నగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తుల అమ్మకాలను, సంబంధిత తేదీలలో కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ సంబంధిత రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా రికవరీ కోసం **24-10-2025**న "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన ఇ-వేలం నిర్వహించడం ద్వారా విక్రయించబడుతుంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేదీ | లయబిలిటీ అమౌంట్ తేదీ నాటికి | రిజర్వ్ ధర | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | స్వాధీనతా రకం | ప్రాపర్టీ వివరణ |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీ టంకర ఆకాష్ కుమార్ తండ్రి టంకర లక్ష్మీనారాయణ మరియు శ్రీమతి టంకర రూప తండ్రి టంకర ఆకాష్ కుమార్ | 05-05-2024 | రూ. 21,50,536/- (రూపాయలు ఇరవై ఒక లక్షల యాభై వేల ఐదు వందల ముప్పై ఆరు మాత్రమే) | రూ. 15,60,000 (రూపాయలు పదిహేను లక్షల అరవై వేలు మాత్రమే) | రూ. 1,56,000/- (రూపాయలు ఒక లక్షా యాభై ఆరు వేలు మాత్రమే) | ఫిజికల్ | కొండాపూర్ గ్రామం, ఘట్కేసర్ మండలం మరియు మునిసిపాలిటీ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, SRO ఘట్‌కేసర్ కింద సర్వే నెం.120 మరియు 163లోని 66.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం.1050 ఉత్తర భాగం, 50 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం.1051 దక్షిణ భాగం, మొత్తం 116.66 చదరపు గజాలు లేదా 97.52 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న యావత్తు. మరియు ఆస్తి సరిహద్దులు: తూర్పు: 30'-0'' వైడ్ రోడ్ వెస్ట్: ప్లాట్ నెం.1078 & 1079 ఉత్తరం: ప్లాట్ నెం.1051 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.1050 దక్షిణ భాగం. **ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు** |
| 2 | శ్రీ వెబ్‌స్టర్ సావియో విన్సెంట్ తండ్రి శ్రీ జి.ఎ. విన్సెంట్ మరియు శ్రీమతి మాల పూర్ణిమ గాబ్రియెల్ భర్త శ్రీ వెబ్‌స్టర్ సావియో విన్సెంట్ | 03-06-2025 | రూ.20,59,434/- (రూపాయలు ఇరవై లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై నాలుగు మాత్రమే) | రూ. 18,50,000/- (రూపాయలు పద్దెనిమిది లక్షల యాభై వేలు మాత్రమే) | రూ.1,85,000/- (రూపాయలు ఒక లక్షా ఎనభై ఐదు వేలు మాత్రమే) | ఫిజికల్ | తెలంగాణాలోని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామ పంచాయతీ, మియాపూర్ గ్రామంలో సర్వే నెం. 6లోని ప్లాట్ నెం 4లో శ్రీ సాయి రెసిడెన్సీ యొక్క మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం 302, 375 చ.గజాలు లేదా 313.5 చదరపు మీటర్లు 840 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతాలతో సహా) ప్లింత్ వైశాల్యంతో పాటు 28 చదరపు గజాలు లేదా 23.4 చదరపు మీటర్ల భూమిలో విభజించబడని వాటాతో ఉన్న యావత్తు. భూమి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.5, పడమర: పొరుగువారి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.1, దక్షిణం: 60 అడుగుల వెడల్పు గల రోడ్డు **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం.-301, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: 6 అడుగులు, విశాలమైన కారిడార్ & మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై. **ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు.** |
| 3 | శ్రీమతి పట్నాల చిట్టి లావణ్య భర్త శ్రీ పట్నాల అప్పల రాజు మరియు శ్రీ పట్నాల అప్పల రాజు తండ్రి పట్నాల వెంకట రమణ | 02-12-2024 | రూ.41,97,591/- (రూపాయిలు నలభై ఒక లక్షల తొంభై ఏడు వేల ఐదు వేందల తొంభై ఒకటి మాత్రమే) | రూ. 30,50,000/- (రూపాయలు ముప్పై లక్షల యాభై వేలు మాత్రమే) | రూ. 3,05,000/- (రూపాయలు మూడు లక్షల ఐదు వేలు మాత్రమే) | ఫిజికల్ | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కుందన్‌పల్లి గ్రామం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ, కీసర మండలం, SRO కీసర కింద సర్వే నెం. 141(P), 142(P), 144(P), 145(P), 146, 147, 148(P), 149(P), 156(P), 157 మరియు 158(P) K.S.R టౌన్‌షిప్'', JKV-KSR ఆర్కేడ్ యొక్క ఐదవ అంతస్తులోని సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ నెం.501 ప్లాట్ నంబర్లు 226 మరియు 227లో 800.00 చదరపు అడుగుల బిల్ట్ అప్ ఏరియాతో సహా (సాధారణ ప్రాంతాలు మరియు నాలుగు చక్రాల పార్కింగ్ కోసం 100.00 SFT మరియు విభజించబడని వాటా భూమితో సహా) 26.00 చదరపు గజాలు లేదా 21.73 చదరపు మీటర్లు (534.00 చదరపు గజాలలో) ఉన్న యావత్తు. మరియు దీని సరిహద్దు. **భూమి సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం. 225 వెస్ట్: ప్లాట్ నం. 228 ఉత్తరం: ప్లాట్ నం. 233 మరియు 234 దక్షిణం: 40 అడుగులు వెడల్పు రోడ్డు ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: 6 అడుగులు సాధారణం మార్గం/ప్రవేశం పశ్చిమం: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నం. 502 దక్షిణం: ఓపెన్ టు స్కై, **ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు.** |

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ (www.canfinhomes.com)లో అందించబడ్డాయి. దయచేసి ఈ క్రింది లింక్‌ను చూడండి **https://www.canfinhomes.com/SearchAuction.aspx** ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: **www.bankeauctionwizard.com**

**తేది: 20-09-2025**
**ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్)**

**సం/- అధీకృత అధికారి,**
**కెన్ ఫిన్ హోమ్స్ లి.**

## నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కృషి: ఎంఎల్ఏ వేముల వీరేశం

**చిట్యాల సెప్టెంబర్19(సాక్ష్యం):** ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.శుక్రవారం నాడు చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని





2,9,10,12 వార్డుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ లను ప్రారంభించి మాట్లాడుతూ మున్సిపాలిటీలో నెలకొన్న లో,వొల్టేజ్ సమస్యను పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని పట్టణంలోని అసంపూర్తిగా కట్టి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలను త్వరగా పూర్తి చేసి అర్హత ఉన్న పేద వాళ్ళకి కేటాయిస్తామన్నారు.పట్టణంలో అవసరం ఉన్న ప్రతీ చోట సి.సి రోడ్లు, డ్రెయినేజీ పనులకు నిర్మాణం చేపడుతామని గత ప్రభుత్వం అధికారంలో ఉండి అభివృద్ధిని మరిచి పరిపాలన చేశారని గ్రామాలలో వార్డుల్లో అభివృద్ధి కుంటుపడిందని ప్రజా ప్రభుత్వం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు.గతంలో నిర్లక్ష్యంగా వదిలేసిన బతుకమ్మ కుంటను అద్భుతంగా పునర్ నిర్మాణం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి బాల్య నాయక్,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, దుబ్బాక అమరేందర్ రెడ్డి(ఎన్ఆర్ఐ),మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న మల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్,వనమా వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ,వెలుపల్లి వెంకన్న,మాజీ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య,కోనేటి కృష్ణ,సిలువేరు మౌనిక నాయకులు ఎస్.కె ఇబ్రహీం, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి,సాగర్ల గోవర్ధన్,పోకల అశోక్, గంట్ల శ్రీనివాస్ రెడ్డి,ఇమ్మడి వెంకటేశ్వర్లు, యాకరి లింగస్వామి,కోసనం అశోక్,ఇమ్రాన్,విద్యుత్ శాఖ ఏఈ రవీందర్ రెడ్డి,లైన్ మెన్ లు ఈశ్వర్,యూసఫ్,అఫ్జల్,ఎఎల్ఎం లు శ్రీను,తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఏనాడో ముగిశాయి

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**వరంగల్ సెప్టెంబర్ 19 ( సాక్ష్యం న్యూస్ ) :** కొందరు వ్యక్తులు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు అంటూ మా యొక్క టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పేరు చెప్పుకొని తిరుగుతున్నారని వారిపై చర్యలు తీసుకుంటామని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. ఈసందర్భంగా శుక్రవారం విడుదల ప్రకటన చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో




TELANGANA WORKING JOURNALISTS' FEDERATION (TWJF)

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్ ) జిల్లా మూడవ మహాసభలు 2025 జూలై 5వ తేదీన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర అధ్యక్షుడినైన నేను (మామిడిసోమయ్య), మరియు నాతో పాటు పలువురు రాష్ట్ర, జాతీయ నాయకులు హాజరయ్యారు.గత జిల్లా కమిటీ కాలపరిమితి ముగిసి ఏడాది అవుతున్నా జిల్లా గత అధ్యక్షుడు జిల్లా మహాసభల నిర్వహణకు, సభ్యత్వ నమోదుకు సహకరించనందున జిల్లా కార్యదర్శి అయిన స్వామిదాస్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడైన జక్కుల విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేయడమైనది. సభ్యత్వ నమోదు పూర్తయిన తర్వాత జూలై 5న జిల్లా మహాసభలు నిర్వహించడం జరిగింది. ఆ మహాసభల్లోనే జిల్లా నూతన కమిటీ ఎన్నిక కూడా జరిగిపోయిందని తెలిపారు. కాగా కొందరు వ్యక్తులు మళ్ళీ టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు అంటూ మా యొక్క టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పేరు చెప్పుకొని తిరుగుతున్నారని తెలిసిందన్నారు. ఒక పత్రికకు చెందిన కొందరు జర్నలిస్టు మిత్రులు జిల్లాలో తమ ఉనికి కోసం టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పేరును వాడుకుంటున్నారన్నారు. టీడబ్ల్యు జెఎఫ్ పేరుతో మళ్ళీ మహాసభ పేట్టినా చెల్లనేరదన్నారు. ఈ విషయంలో జర్నలిస్టు మిత్రులు అధికారులు, రాజకీయ నాయకులు అప్రమత్తంగా ఉండాలని, ఆ వ్యక్తుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 22న టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలు ఉన్నాయంటూ కొందరు మిత్రులు జిల్లాలో తిరుగుతూ జర్నలిస్టులను, నాయకులను,అధికారులను మభ్యపెట్టాలని చూస్తున్నట్లు జిల్లా కమిటీ ద్వారా సమాచారం అందిందన్నారు. కావున అలాంటి వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాల్సిన వస్తుందని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటం రాజు

**చౌటుప్పల్ సెప్టెంబర్ 19 (సాక్ష్యం)** కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ కోటం రాజు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్లో యాదాద్రి భువనగిరి



జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహాసభలు నిర్వహించారు. ముందుగా పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో గల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీ ద్వారా ఫంక్షన్ హాల్ నందు మహాసభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ కోటం రాజు పాల్గొని మాట్లాడుతూ.. సిఐటియు సహకారంతో దశాబ్దాల పోరాటాల ఫలితంగా 1996 లో భవన నిర్మాణ కార్మిక చట్టం, ఐక్యత పోరాటాల పట్టిమ వలన దేశవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డు తద్వారా సంక్షేమ పథకాలను సాధించుకోగలిగామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. లేబర్ కోడ్ రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం. కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికులు పని సమయాలలో కార్మికులు మరణించిన, సహజ అంగవైకల్యం వంటి సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం




కార్మికులకు నష్టం కలిగిస్తుందని అన్నారు. నిర్మాణంలో వాడే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడంతో మధ్యతరగతి ప్రజలు, చిన్నస్థాయి బిల్డర్లు నిర్మాణాలు చేపట్టడమే మానేశారు, దీంతో నిర్మాణరంగా కార్మికులు పనులు కోల్పోయి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. తద్వారా భవన నిర్మాణరంగం సంక్షోభంలోకి నెట్టబడుతుందని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైములను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు 9000/- రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం, డబల్



బెడ్ రూమ్ ఇండ్లు, అడ్డాల నిర్మాణం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు అమలులో అవినీతిని అరికట్టాలని, జిల్లా వ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి పోరాడుతామని అన్నారు. గత పోరాటాలను సమీక్షించి, భవిష్యత్ కర్తవ్యాలను నిర్వహించేందుకు ఈ మహాసభలు ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే స్వాములు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, సిఐటియు జిల్లా నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కూరెళ్ళ నరసింహ, చీమకండ్ల శ్రీరాములు, గుణముని రాములు, కల్వకుంట్ల శివ, కోట సంధ్యారాణి, ఆర్ మల్లేశం, రామచంద్రం, గాదె కృష్ణ, మారయ్య, జాంగిర్, నెలికంటి నరసింహ, సైదులు, బిక్షపతి, అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 21న ఉచిత కంటి పరీక్షలు

**చౌటుప్పల్ సెప్టెంబర్ 19 (సాక్ష్యం)** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21 ఆదివారం చౌటుప్పల్ మార్కెట్ యార్డులో మున్సిపాలిటీ లోని లక్కారం, తంగడపల్లి, లింగారెడ్డిగూడెం, తాళ్ళ సింగారం, లింగోజిగూడెం లో నివసించే ప్రజలకు ఉచిత కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరుగుతుందని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నిరంతరం మునుగోడు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సును కోరే మంచి మనసున్న మనిషి అని అన్నారు. నిత్యం మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మహోన్నతమైన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. వారి అమ్మ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తో వారు పేద ప్రజలకు చేస్తున్నటువంటి ఎన్నో సేవలు అభినందనీయమని తెలిపారు. అందులో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుశీలమ్మ సాయంత్రం వరకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడమే కాకుండా వృద్ధులకు ఆపరేషన్ చేయించి వారికి కొత్త వెలుగును ఇస్తున్న మహోన్నతమైన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులో సెప్టెంబర్ సెప్టెంబర్ 21న నిర్వహించడం జరుగుతుందని, ఉదయం ఉదయం 9 గంటల నుండి మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,కామిశెట్టి భాస్కర్, కొండూరు వెంకటయ్య, కొయ్యడ సైదులు గౌడ్, సంద గళ్ళ సతీష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్,బత్తుల బాలరాజు గౌడ్, చింతల సాయిలు, వీరమల్ల రాములు, గంగ రాములు, తొర్పునూరి రవి గౌడ్, వర్కాల రవి గౌడ్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర పాల ముత్యాలమ్మ దేవస్థాన నిర్మాణముకు సమావేశం

**చౌటుప్పల్ సెప్టెంబర్ 19 (సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 10వ వార్డులో అనాదిగా పూజలు



అందుకుంటున్న ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి నూతనంగా దేవస్థాన నిర్మాణానికి సంబంధించి పలు కుల సంఘాలు దేవస్థానం ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుమ్మరులు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈశాన్య ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి ప్రతి సంవత్సరం ఘనంగా అన్ని కులాల వారు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా గ్రామ దేవతలను కొలుచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దీనిలో భాగంగా గుడి నిర్మాణం కు త్వరలో కమిటీని ఏర్పాటు చేసుకొని గుడి నిర్మాణానికి పూనుకుంటామని తెలిపారు. విజయదశమి సందర్భంగా దేవస్థానం ఆవరణలో సెప్టెంబర్ 22వ తేదీన శ్రీ దుర్గా మాత విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. దీనికిగాను త్వరలో ఉత్సాహ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 2వ తేదీన ఘనంగా దసరా ఉత్సవం ను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ యొక్క సమావేశంలో పలు కుల సంఘాల పెద్దలు చింతకింది అంజయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఎరుకల భీమయ్య గౌడ్, ఎర్రసాని సతీష్ యాదవ్, ఎరుకల నరేష్ గౌడ్, చింతకింది శేఖర్ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్,పల్చం ఉత్తరయ్య ముదిరాజ్, మలిగే వెంకటేశం,పాశం రామాంజనేయులు ముదిరాజ్, పాలకుర్ల స్వామి గౌడ్, ముత్యాల మోహన్ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్, ఎల్లంకి పాండుగౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్, తొర్పునూరి మల్లేష్ గౌడ్, చెరుకు శివ గౌడ్, మారుపాక నాగరాజు, మారుపాక నరేష్, పల్చం సత్యం, లోకమోని మల్లేష్, సురిగి రాములు, భరత్ కుమార్, నరసింహ చారి, అనంతుల నరసింహ, ఎరుకల రాములు, రాజపేట శ్రీశైలం, ఎరుకల వెంకటేశం, మహిళలు ఆవుల అండాలు, బాలమణి, మారుపాక యాదమ్మ, కేతమ్మ, శాలివాహన సంఘం అధ్యక్షులు సిలువేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## మరిపెడ మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ లో యూరియా పంపిణీ

### తెలంగాణ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (సాక్ష్యం న్యూస్):** అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మరిపెడ మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ లో యూరియా పంపిణీ (సరఫరా) కార్యక్రమం, తెలంగాణ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సొసైటీ ద్వారా రైతులకు వేగంగా,





పారదర్శకంగా రైతులకు యూరియాను అందించాలని సూచించారు, రానున్న రోజుల్లో వచ్చే యూరియా వివరాలను రైతులకు ముందస్తు సమాచారం ఇచ్చి సమన్వయ పరచాలని తెలిపారు, అనంతరం తెలంగాణ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శించారు స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడి వారి యొక్క విద్యాసామర్థ్యాలను పరిశీలించారు, నూతన విద్యా విధానం ద్వారా పిల్లలకు విద్యా బోధనలు అందించాలని, పిల్లలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల హాజరు శాతం పక్కాగా ఉండే విధంగా చూడాలని, డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని, షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని, విద్య, క్రీడలు, సాంస్కృతిక, మానసిక వికాస తరగతులు, తదితర అంశాల్లో పిల్లలకు ప్రావీణ్యం కల్పించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ క్రిష్ణవేణి, మున్సిపల్ కమిషనర్, ఏవో వీర సింగ్, తదితరులు ఉన్నారు.

## రేవంత్ టార్గెట్ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

### మళ్లీ సీఎంపై సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు19:** కాంగ్రెస్‌లో కొందరు నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ కొన్నిరోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా స్థానిక సమస్యల పరిష్కారంపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ.. రేవంత్ రెడ్డికి చురకలంటించారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన సూచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ఇదే అని నేను భావిస్తున్నాను. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఉపయోగపడతాయి. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వ్యవహరించాలి అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు.

## శేపూరి రవీందర్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**చిట్యాల సెప్టెంబర్ 19(సాక్ష్యం)** చిట్యాల మాజీ జెడ్పీటీసీ, 1వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శేపూరి రవీందర్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రవీందర్ ఇంటికెళ్లి పరామర్శించి అయాన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మెండే సైదులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు బొబ్బలి శివ శంకర్ రెడ్డి,మందడి జనార్దన్ రెడ్డి, జిట్టా బొందయ్య,ఆగు అశోక్, బొలుగూరి సైదులు,ఆవుల ఆనంద్, జిట్టా శేఖర్, గండమల్ల శంకర్,కూనూరు శంకర్ తదితరులున్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**చిట్యాల సెప్టెంబర్ 19(సాక్ష్యం)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కోనేటి ఎల్లయ్య,కోనేటి నరసింహ, కోనేటి నాగయ్య,జన్నపాల బక్కయ్య, పాకాల లింగయ్య, రొయ్య గోపాల్, సుంకరబోయిన నాగయ్య, కోనేటి లింగస్వామి, సింగపంగా నరసింహ కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి,మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య,జన్నపాల శ్రీను, కురుపతి లింగయ్య, పాకాల దినేష్, ఉయ్యాల మల్లేష్, మేడబోయిన శ్రీను, వస్కుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన ఏవో పగిడిమర్రి గిరిబాబు



**చిట్యాల సెప్టెంబర్ 19(సాక్ష్యం)** చిట్యాల మండలంలో ప్రత్తి పూత కాయ దశలో ఉన్నాయి.ఈ దశలలో కొంతమంది రైతుల పత్తి చేను పసుపు రంగు ఆకులతో వడలిపోయి కనిపిస్తున్నాయి ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు పత్తి చేనులను పరిశీలించడం జరిగింది చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన రైతు మిర్యాల పాండు కి చెందిన ప్రతి పంట ను సందర్శించి మండలంలోని పత్తి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది.ఏమైన సమస్యలు ఉన్నట్లయితే ముందుగా తమ సమీపంలోని రైతు వేదిక లోని వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి సమస్యకు తగిన చర్యలను చేపట్టుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

## కాటం మహేష్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల సెప్టెంబర్ 19(సాక్ష్యం)** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం సోదరుడి కుమారుడు కాటం మహేష్ ఇటీవల మృతిచెందారు. శుక్రవారం డీసీసీ కార్యదర్శి కందిమల్ల శశిపాల్ రెడ్డి మహేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, దేవస్థానం మాజీ చైర్మన్ తెల్సూరు సైదులు, డైరెక్టర్ ఏర్పుల నరసింహ, నాయకులు సాగర్ల నాగరాజు, కాటం గణేష్, గుండెబోయిన శేషు, వంశీ, విగ్నేష్ ఉన్నారు.

## తిమ్మాపురం యువత ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**దేవరకొండ: నేరడుగోమ్ము: సెప్టెంబర్ 19 (సాక్ష్యం)** నేరడుగోమ్ము మండలం తిమ్మాపురంలో యువత స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రోజుల్లో యువకులు అంటే తాగుడు సిగరెట్లు జూలై తిరగడం లాంటివి అనుకుంటారు కానీ దీనికి విరుద్ధంగా తిమ్మాపురం యువత గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.స్వచ్ఛభారత్ మురికి కాలువలు తీయడం చదువు రాని వాళ్ళకి చదువు చెప్పించడం ఎవరిని ఇబ్బందులు ఉంటే వారికి సహాయం చేయడం మండల ఆఫీసులలో రైతుల గాని వృద్ధులు గాని తెలియని పనులు ఉంటే చేసి పెట్టి ఆదర్శంగా నిలుస్తున్నారు. అలాగే ఊర్లలో మద్యపానం వల్ల ఇబ్బందుల గురించి ప్రజలకు తెలియజేస్తూ చైతన్యవంతం చేస్తున్నారు ఊర్లో ఉండే బెల్ట్ షాపులని స్వచ్ఛందంగా బంద్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి వెంకటయ్య వెంకటయ్య. బోడ రాజు. బోడ రాకేష్ కుమార్ యాదవ్. నాగిళ్లఆంజనేయులు. గంట లింగం యాదవ్. ఐత రాజు కొండలు. షిమర్ల ఆంజనేయులు. శివ. అంజి. బోడో వంశీ యాదవ్. బోడ అజయ్ యాదవ్. బోర్డర్ రాంచరణ్ యాదవ్. గ్రామ యువత పాల్గొన్నారు.

## స్వర్ణ భారతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**కోదాడ సెప్టెంబర్ 19 (సాక్ష్యం)** "స్వర్ణ భారతి చారిటబుల్ కోదాడ వారి ఆధ్వర్యంలో పితృ మహాలయ పక్షాల సందర్భంగా రాయపూడి నాగేశ్వరరావు ఉదయలక్ష్మి మరియు హిమబిందు జ్ఞాపకార్థం శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నధాన కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు వంగవీటి రామారావు మాజీ సర్పంచ్ పైడిమరి సత్తిబాబు ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పేదలకు వికలాంగులకు కార్మికులకు అన్నప్రసాద వితరణ చేయడం గొప్ప విషయమని కార్యక్రమాన్ని నిర్వహించిన రాయపూడి కుటుంబ సభ్యులను వారు అభినందించారు పందిరి సత్యనారాయణ చీదెళ్ళ హనుమంతరావు బండారు శ్రీనివాసరావు ఓరుగంటి కిట్టు దేవర్శెట్టి శంకర్రావు శ్రీకాకుళం బ్రహ్మం కొత్తూరు శీను హైమావతి మరియు యాదా సుధాకర్ రాయపూడి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీచర్, ఆయా ఉద్యోగానికి దరఖాస్తులకు ఆహ్వానం

**చిట్యాల సెప్టెంబర్ 19(సాక్ష్యం)** చిట్యాల మండలంలో 2025 26 సంవత్సరంలో బోయగుబ్బ,ఎలికట్టే ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున తాత్కాలిక పద్ధతిలో ఒక ప్రైమరీ టీచర్ ఒక ఆయాను నియమించుట మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరడమైనది. టీచర్ ఉద్యోగానికి విద్య అర్హత ఇంటర్ పాస్ అయి ఉండాలి. డిఈడి,బీఈడీ పూర్తి చేసిన వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును వేతనం 8 వెలు వయసు18నుండి 44సం. ఉండాలి అలాగే ఆయా ఉద్యోగానికి ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి వేతనం 6వేలు ఇవ్వబడును ఈనెల 18 నుండి 22వరకు ఆసక్తిగలవారు చిట్యాల మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సింది మండలం ఎంఈవో పానుగోతు సైదా నాయక్ ప్రకటన లో తెలిపారు.దరఖాస్తు ఫారంలను Deoblogspotnalgonda నుండి డౌన్లోడ్ చేసుకోగలరని తెలిపారు.



## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## సెప్టెంబర్ 21న చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉచిత కంటి పరీక్షలు

– చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



**చౌటుప్పల్ సెప్టెంబర్ 19 (సాక్ష్యం)** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21 ఆదివారం చౌటుప్పల్ మార్కెట్ యార్డులో మున్సిపాలిటీ లోని లక్కారం, తంగడపల్లి, లింగారెడ్డిగూడెం, తాళ్ళ సింగారం, లింగోజిగూడెం లో నివసించే ప్రజలకు ఉచిత కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరుగుతుందని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నిరంతరం మునుగోడు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సును కోరే మంచి మనసున్న మనిషి అని అన్నారు. నిత్యం మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మహోన్నతమైన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. వారి అమ్మ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తో వారు పేద ప్రజలకు చేస్తున్నటువంటి ఎన్నో సేవలు అభినందనీయమని తెలిపారు. అందులో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడమే కాకుండా వృద్ధులకు ఆపరేషన్ చేయించి వారికి కొత్త వెలుగును ఇస్తున్న మహోన్నతమైన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులో సెప్టెంబర్ సెప్టెంబర్ 21న నిర్వహించడం జరుగుతుందని, ఉదయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,కామిశెట్టి భాస్కర్, కొండూరు వెంకటయ్య, కొయ్యడ సైదులు గౌడ్, సంద గళ్ళ సతీష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్,బత్తుల బాలరాజు గౌడ్, చింతల సాయిలు, వీరమల్ల రాములు, గంగ రాములు, తొర్పునూరి రవి గౌడ్, వర్కాల రవి గౌడ్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

– వరంగల్ డిక్లరేషన్ ప్రకటించిన తీన్మార్ మల్లన్న



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19 ( సాక్ష్యం న్యూస్ ) :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా కామారెడ్డి డిక్లరేషన్ పట్టించుకోలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆరోపించారు. హన్మకొండలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వరంగల్ డిక్లరేషన్ ప్రకటించారు. పది అంశాలను ఎజెండాగా పెట్టుకుని ముందుకు పోతున్నామన్నారు.ప్రొపెసర్ జయశంకర్ సార్ ను జాతిపితగా గుర్తించాలని నిర్ణయించామన్నారు.ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని రెండో అంశంగా పెట్టుకున్నామన్నారు. బీసీలకు ప్రతి సంవత్సరం లక్ష కోట్లు బడ్జెట్ గా పెట్టాలని కామన్ మినిమంలో పెట్టామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చుచేస్తామని చెప్పి కనీసం రెండువేల కోట్లు పెట్టలేదన్నారు.బీసీలను మోసం చేశారన్నారు. బీసీలలో భూమిలేని కుటుంబాలు 16 లక్షల ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే రెండు ఎకరాలు ఇస్తామన్నారు.మేము ఎవ్వరికి శత్రువులం కాదన్నారు. మా పార్టీలో అందరికి స్థానం ఇస్తామన్నారు. అగ్రవర్ణ పేదలను ఆదుకుంటామని, వారందరికీ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. సచార్ కమిటీ ఆధారంగా ముస్లీంల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, వైద్య సేవలు కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని, మహిళకు సముచిత స్థానంర కల్పిస్తామన్నారు. వరంగల్ ను రెండో రాజధానిగా తాము అధికారంలోకి వస్తే చేస్తామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ 26 అంశాలు ప్రకటించి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీలను, బీసీ ఉద్యోగులను అణచివేయాలని చూస్తే ఊరుకోమన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తామన్నారు.

## విద్య రంగంలో
## మార్పులకు అనుగుణంగా విశ్లేషించాలి

అసిస్టెంట్ ప్రొఫెసర్ కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్





**నర్సంపేట సెప్టెంబర్ 19 ( సాక్ష్యం న్యూస్ ) :** విద్య రంగంలో మార్పులకు అనుగుణంగా విద్యార్థులు పలు అంశాల విశ్లేషణ పై అవగాహన కలిగి ఉండాలని జంతు శాస్త్ర విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఒకెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్ అన్నారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగంలో విస్తృతోపన్యాసం నిర్వహించారు. వరంగల్ సీకేఎం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు " కాన్సెప్ట్ అండ్ స్కోప్ ఆఫ్ అనిమల్ బయోటెక్నాలజీ" అనే అంశంపై విద్యార్థులతో చర్చించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కూలంకుశంగా ఉదాహరణలతో వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ని వాడుతూ బయోటెక్నాలజీలో వస్తున్న మార్పులను విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విశ్లేషణ చేశారు. జువాలజీ విభాగం ఇన్చార్జి డాక్టర్ గ్లోరీ తెలియజేస్తూ విద్యార్థులు ఇలాంటి విషయాల పట్ల మరింత జ్ఞానాన్ని పొందుతారని కళాశాలకు వచ్చి సమయానికి కేటాయించినందుకు సతీష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించారు. అలాగే ఎన్ సీసి విద్యార్థులను ఉద్దేశించి కెప్టెన్ సతీష్ క్యారియర్ ఆపర్చునిటీస్ అనే అంశంపై ఎన్ సీసి క్యాడెట్స్ కు అవగాహన కల్పించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ని వాడుతూ బయోటెక్నాలజీలో వస్తున్న మార్పులను విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విశ్లేషణ చేశారు. జువాలజీ విభాగం ఇన్చార్జి డాక్టర్ గ్లోరీ తెలియజేస్తూ విద్యార్థులు ఇలాంటి విషయాల పట్ల మరింత జ్ఞానాన్ని పొందుతారని కళాశాలకు వచ్చి సమయానికి కేటాయించినందుకు సతీష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించారు. అలాగే ఎన్ సీసి విద్యార్థులను ఉద్దేశించి కెప్టెన్ సతీష్ క్యారియర్ ఆపర్చునిటీస్ అనే అంశంపై ఎన్ సీసి క్యాడెట్స్ కు అవగాహన కల్పించారు.ఎన్సిసి బి సర్టిఫికెట్ మరియు సి సర్టిఫికెట్ పొందడం వలన వాటి యొక్క ఉపయోగం గురించి ఎన్ సీసిలో చేరడం వల్ల దేశభక్తి , సామాజిక స్పృహ కలిగి ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ , కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ ప్రొఫెసర్ మల్లం నవీన్, రాంబాబు, రాజీర్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎన్ సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలి

ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే, బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ సెప్టెంబర్ 19 (సాక్ష్యం)** కోదాడ పట్టణ పరిధిలోని ప్రమీల టవర్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ప్లేవర్స్ ఆఫ్ చైనీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. . మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు కోటేశ్వరరావు, లక్ష్మీ నారాయణ లకు శుభాకాంక్షలు తెలియజేసి యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని వ్యాపారంలో దినదినాభివృద్ధి సాదించాలని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్, నాయకులు శెట్టి సురేష్ నాయుడు, ముత్తవరపు రమేష్,సుంకర అభిధర్ నాయుడు ,కర్ల సుందర్ బాబు, చలిగంటి వెంకట్,గడ్డం లింగయ్య, గడ్డం లక్ష్మి నారాయణ,పిట్టల భాగ్యమ్మ,దొంగరి శ్రీనివాస్, పొదిల క్రాంతి, ముప్వా గోపాల కృష్ణ, కలకొండ వెంకట నారాయణ, సంగిశెట్టి గోపాల్,కిట్టు, రామయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

– చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్




**చౌటుప్పల్ సెప్టెంబర్ 19 (సాక్ష్యం )** విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సేవా సమితి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన వస్తువులను అందజేసిన లయన్స్ క్లబ్ సేవా సమితిని ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. విద్యార్థులు తమ చదువుల పట్ల సందేహాలు ఏమైనా ఉంటే ఆచార్యులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మద్యానికి బానిసై ఉరివేసుకొని వ్యక్తి మృతి



**చిట్యాల సెప్టెంబర్ 19(సాక్ష్యం):** మద్యానికి బానిసై పెద్ద బోయిన రాజు (42) ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు రామన్నపేట గ్రామానికి చెందినవాడు గత మూడు నెలల క్రితం మృతుని భార్య గ్రామమైన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం నందు నివాసమంటూ తాగుడుకు బానిసై ఎ పనులు చేయకుండా తిరుగుతూ కుటుంబా అవసరాల కోసం చేసిన అప్పులు తీర్చలేక బాధపడుతూ జీవితం పైన విరక్తి కలిగి తను కిరాయి ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.మృతుని భార్య జయమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

## టీడీపీలోకి వైసీపీ ఎమ్మెల్యే

సీఎం చంద్రబాబు సమక్షంలో చేరే అవకాశం

అమరావతి, సెప్టెంబరు19(సాక్ష్యం): వైసీపీ ఎమ్మెల్యే ఒక్కొక్కరూ టీడీపీ గూటికి చేరుతున్నారు. ఈనేపథ్యంలోనే ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్.. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి సీఎం చంద్రబాబు నాయుడు కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించనున్నారు. అయితే ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు ఇప్పటికే వైసీపీతోపాటు అనుభవిస్తున్న పదవులకు సైతం రాజీనామా చేశారు. కానీ వీరి ఎమ్మెల్సీ రాజీనామాలపై శాసనమండలి చైర్మన్ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం వైసీపీని ఒకొక్కరుగా వీడుతున్నారు. ఆ జాబితాలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన విజయసాయిరెడ్డి సైతం ఉన్నారు. ఆయన ఆ పదవికే కాదు.. రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేశారు. అలాగే వైసీపీ నుంచి రాజ్యసభకు వెళ్లిన పలువురు ఎంపీలు సైతం పార్టీతోపాటు ఆ పదవికి సైతం గుడ్ బై చెప్పేశారు. ఆ జాబితాలో తాజాగా ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు చేరారు.

## సీఐడీ అదుపులో ఆర్డీవో మురళి

అమరావతి, సెప్టెంబరు19(సాక్ష్యం): మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని తిరుపతి సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టరేట్లో ఫైల్స్ దహనం కేసులో మురళికి సుప్రీం కోర్టు నిన్న (గురువారం) బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం మురళిని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకుని తిరుపతి పద్మావతిపురంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. రెవెన్యూ ఫైళ్ల దహనంపై దాదాపు ఆరు గంటల పాటు మురళిని సీఐడీ అధికారులు విచారించారు. అనంతరం అతడిని చిత్తూరు కోర్టుకు తరలించారు. ఈకేసులో ఏ2గా ఉన్న మురళి.. మదనపల్లె ఆర్డీవోగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూముల ఫ్రీహోల్డ్‌లో అనేక అక్రమాలు చేసినట్లు సీఐడీ తేల్చింది. మొత్తం 48,360 ఎకరాల్లో, సుమారు 22,523 ఎకరాలు విధి విధానాలకు విరుద్ధంగా అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది. ప్రభుత్వ మార్పు తరువాత, ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయాలనే ఉద్దేశంతో ఏ1 గౌతమ్ తేజ్, ఏ3 వి. మాధవరెడ్డి, ఏ4 తుకారాంలతో కలిసి కార్యాలయానికి నిప్పు పెట్టించినట్లు విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు. కాగా.. గతేడాది ఫైళ్ళ దహనం కేసులో ఏ2 నిందితుడుగా మురళిపై కేసు నమోదు అయ్యింది. ముందస్తు బెయిల్ కోసం మురళి హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో సుప్రీం కోర్టు వెళ్లి మధ్యంతర బెయిల్ పొందారు మురళి. అయితే గత జులై 8న తిరుపతిలో మురళిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ.. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఉందని వెంటనే విడుదల చేశారు. ఈ క్రమంలో తాజాగా మురళి ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు రద్దు చేయడంతో.. వెంటనే అతడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

## స్కూళ్ల సెలవుల్లో మార్పులు

22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు

అమరావతి, సెప్టెంబరు19(సాక్ష్యం): స్కూళ్లకు దసరా సెలవుల తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22వ తేదీ నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని తన దృష్టికి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో.. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి సెలవులపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీని ప్రకారం.. దసరా పండుగకు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో దసరా పండుగకు 12 రోజులు రానున్నాయి. కాగా, అంతకు ముందు స్కూళ్లకు దసరా పండుగ సెలవులను సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మొత్తం 9 రోజులు ప్రకటించారు. అయితే, దీనిపై పునరాలోచించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి.. మరో 3 రోజులు పెంచుతూ 9 రోజుల సెలవులను కాస్తా 12 రోజులుగా ప్రకటించింది.

## కావాలనే నా దుష్ప్రచారం : రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబరు19(సాక్ష్యం): కొందరు కావాలనే పని కట్టుకుని నాపై దుష్ప్రచారం చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని, ఒకవేళ ఏ నిర్ణయమైనా తీసుకుంటే వెంటనే చెప్పే ధైర్యం తనకు ఉందని చెప్పారు.



తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదని, కొందరు కావాలనే తన ప్రతిష్టను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఒక సామాజిక కార్యక్రమంలో పాల్గొనడానికి ఏపీలోని గుంటూరు వెళ్లిన ఆయన, శుక్రవారం ఉదయం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తాను ఇక్కడికి బయలుదేరినప్పటి నుంచి రాజకీయంగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేను నిన్ననే మీడియా ముందు క్లారిటీ ఇచ్చాను. కొంతమంది కావాలని నా ప్రతిష్టను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాటిని ఎవరూ నమ్మొద్దు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేపడుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని, ఇరు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండి అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని ప్రార్థించానని చెప్పారు.

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

- భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది
- డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి
- ఉమ్మడి ఎపిలో అధికా ప్రాజెక్టులు తానే ప్రారంభించా
- నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా
- నదుల అనుసంధానానికి తాము సిద్దంగా ఉన్నాం
- నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన

అమరావతి,సెప్టెంబరు19 (సాక్ష్యం): నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయికి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్ల ఇచ్చే ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలం లో




ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సెటైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 903 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, కపఞ ఆ ప్రాజెక్ట్ ను నిలిపి వేసింది... ఏ పని చేసినా ఈ ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేస్తాము... కరువు జిల్లా గా ఉన్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందించేందుకు 1996 వ సంవత్సరం లో పునాది వేశాను.. 4306 కోట్ల ఖర్చు చేసాము,మరొక 2059 కోట్లు ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేది... కానీ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే గత ప్రభుత్వం హడావుడి గా ప్రారంభించింది.. ప్రకాశం పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు వచ్చే ఏడాది జులై వరకు పూర్తి చేస్తామన్నారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. దీనికి మళ్లీ రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తాం. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం. శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు-నగరికి; మల్యాల నుంచి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తరలించాం. పులివెందులలోని చెరువులకూ నీళ్లందించాం. హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.13 వేల కోట్లు ఖర్చు చేశాం. దీని ద్వారా 40 టీ-ఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో -టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ప్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ.2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ-సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ.100 కోట్లు ఫైన్ వేసి, రూ.25 కోట్లు కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ.25 కోట్లు జరిమానా కట్టింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నేడు ప్రారంభమైన టిటిఎఫ్ హైదరాబాద్ , ప్రీ-ఫెస్టివ్ ట్రావెల్ ట్రేడ్ చర్చలకు వేదికను సిద్ధం చేస్తోంది

కొత్త గమ్యస్థానాలు, ప్రత్యేకమైన ప్యాకేజీలు ప్రదర్శన, ప్రముఖ టూరిజం బోర్డులు & గ్లోబల్ డిఎంసిల నుంచి ప్రతినిధుల హాజరు

హైదరాబాద్ (సాక్ష్యం): హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసిసి)లో ఈరోజు టిటిఎఫ్ హైదరాబాద్ 2025 ప్రారంభమైంది. ఇది సెలవుల ప్రయాణ సీజన్‌ను శక్తి , ఉత్సాహంతో ప్రారంభించింది. రెండు రోజుల ప్రత్యేకమైన ఈ బి2బి ఈవెంట్ పండుగ, శీతాకాల సెలవుల సీజన్‌కు ముందే వచ్చింది. ఇది నెట్‌వర్కింగ్ , వ్యాపార అవకాశాలకు సకాలంలో వేదికను సృష్టిస్తుంది. భారతదేశపు సాంకేతిక కేంద్రంగా వెలుగొందుతున్న హైదరాబాద్, దేశీయ మరియు అంతర్జాతీయ ప్రయాణాలకు కీలకమైన మార్కెట్. దాని విస్తృత స్థాయి మౌలిక సదుపాయాలు, శక్తివంతమైన సంస్కృతి, తమ ఉనికిని విస్తృతం చేసుకోవాలనే లక్ష్యంతో ఉన్న పర్యాటక వ్యాపారాలకు ప్రధాన గమ్యస్థానంగా నిలుస్తుంది. ఈ సంవత్సరం, టిటిఎఫ్ హైదరాబాద్ 10కు పైగా భారతీయ రాష్ట్రాలు, యుటి ల నుండి పర్యాటక బోర్డులు, హోటళ్ళు , డిఎంసిలు , ఐదుకు పైగా దేశాల నుండి పార్టిసిపెంట్స్ మరియు 4000కు పైగా ట్రావెల్ ప్రొఫెషనల్స్ ను ఒకే చోటకు తీసుకువచ్చింది. ఈ కార్యక్రమం అధిక-ప్రభావ నెట్‌వర్కింగ్, అద్భుతమైన డీల్‌లకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తుంది, ఎందుకంటే ఇక్కడ ఎగ్జిబిటర్లు భారత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ప్యాకేజీలను ప్రదర్శిస్తు న్నారు. టిటిఎఫ్ హైదరాబాద్ 2025 ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా గౌరవనీయులైన తెలంగాణ ప్రభుత్వ ప్రొహిబిషన్ & ఎక్సైజ్, పర్యాటక & సంస్కృతి మరియు పురావస్తు శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు హాజరుకాగా, గౌరవ అతిథిగా తెలంగాణ టూరిజం డైరెక్టర్ & తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీమతి వల్లూరు క్రాంతి, ఐఎస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రయాణ పరిశ్రమ నాయకులు, అసోసియేషన్



అధిపతులు, మీడియా సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ వేడుకలను టిటిఎఫ్ హైదరాబాద్ 2025లో తెలంగాణ పర్యాటక శాఖ లాంఛనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 21 నుండి 30 వరకు తెలంగాణ అంతటా జరిగే ఉత్సాహభరితమైన ఉత్సవాల ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ కార్యక్రమం వరంగల్‌లోని చారిత్రాత్మక 1000 స్తంభాల ఆలయంలో ప్రారంభించబడుతుంది. తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుకు చిహ్నంగా జరుపుకునే బతుకమ్మ, సాంప్రదాయ పూల అలంకరణలు, జానపద ప్రదర్శనలు మరియు అన్ని వర్గాల మహిళల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా, తెలంగాణ పర్యాటక రంగం రాష్ట్ర గొప్ప వారసత్వాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది, స్థానికులు , పర్యాటకులను పండుగ యొక్క ప్రత్యేక ఆకర్షణను అనుభవించడానికి ఆహ్వానిస్తోంది. తెలంగాణ(ఆతిథ్య రాష్ట్రం), గోవా, కర్ణాటక, జమ్మూ & కాశ్మీర్, గుజరాత్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, మేఘాలయ మరియు మరెన్నో రాష్ట్రాలతో సహా వివిధ రాష్ట్రాల పర్యాటక బోర్డులను టిటిఎఫ్ హైదరాబాద్ ఒకచోట చేర్చింది. అదనంగా, మహీంద్రా హాలిడేస్ అండ్ రిసార్ట్స్ ఇండియా లిమిటెడ్, క్రూయిజ్ క్యారెట్, సిటీ వన్ టూరిజం & ట్రావెల్, డైనస్టీ హాలిడేస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్సిటిసి),



డెస్టినేషన్ ఇండియా, క్వాలిటీ ఇన్ రామ-అయోధ్య, హోటల్ ఆర్చ్ ప్లాజా, సెరీన్ సీస్ గోవా, ఎస్టెలా దో మార్ బీచ్ రిసార్ట్, మేరిగోల్డ్ రీజెన్సీ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్, పర్పుల్ పామ్స్ రిసార్ట్ మరియు స్పా కూర్గ్, వైల్డ్ ప్లానెట్ రిసార్ట్, యు2 ట్రావెల్స్, కైరా వెల్నెస్, విర్య వైల్డ్‌లైఫ్ టూర్స్, ట్రిప్ ఫరెవర్ టూరిజం మరియు ఇతర ప్రముఖ ప్రైవేట్ ప్రదర్శనకారులు తమ ఉత్తమ సమర్పణలను ప్రదర్శిస్తు న్నారు. ఆతిథ్య రాష్ట్రంగా, తెలంగాణ పర్యాటక రంగం కూడా తన పూర్తి ఆమోదాన్ని విస్తరించింది, దీని ప్రాముఖ్యత మరియు ప్రభావాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు విస్తృతమైన నెట్‌వర్కింగ్ అవకాశాలను మరియు భారతదేశం అంతటా విభిన్న శ్రేణి ప్రయాణ ఉత్పత్తులు , సేవలను అందిస్తోంది. ప్రదర్శకులు మరియు కొనుగోలుదారులు విలువైన వ్యాపార సంబంధాలను ఏర్పరచుకోవడానికి అధిక-నాణ్యత వాతావరణాన్ని నిర్ధారిస్తుంది. ఫెయిర్‌ఫెస్ట్ మీడియా చైర్మన్ , సీఈఓ శ్రీ సంజీవ్ అగర్వాల్ మాట్లాడుతూ, " దక్షిణ భారతదేశ ప్రయాణ వాణిజ్యానికి కీలకమైన వేదిక,టిటిఎఫ్ హైదరాబాద్. విలువైన సంబంధాలు , మార్కెట్ అవకాశాలను ఇది అందిస్తుంది. 150కు పైగా ఎగ్జిబిటర్లు మరియు 4,000కు పైగా వాణిజ్య సందర్శకులతో, ఈ ఎడిషన్ పండుగ సీజన్‌కు ముందు వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది" అని అన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం బలమైన అవుట్‌బౌండ్ ప్రయాణ వృద్ధిని సాధించడంతో, భారతదేశ ప్రయాణ, పర్యాటక రంగంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోంది. నగరం యొక్క సాంస్కృతిక ఆకర్షణలు మరియు వ్యాపార ప్రయాణాల మిశ్రమం పరిశ్రమలో దాని విస్తరిస్తున్న పాత్రకు ఇంధనం ఇస్తుంది. టిటిఎఫ్ వద్ద, హైదరాబాద్ యొక్క ప్రధాన ప్రయాణ వాణిజ్యం నెట్‌వర్క్ చేయడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి మరియు భవిష్యత్ ధోరణులను రూపొందించడానికి కలిసి వస్తుంది, ఈ కార్యక్రమంను నగర ప్రయాణ పర్యావరణ వ్యవస్థకు కీలకమైన వేదికగా మారుస్తుంది. ఈ కార్యక్రమం యొక్క ఉత్సాహభరితమైన శక్తిని అనుభవించడానికి, కొత్త వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, ప్రయాణ పరిశ్రమను రూపొందించే తాజా ధోరణులను అన్వేషించడానికి మేము మిమ్మల్ని స్వాగతిస్తున్నాము.

# మద్యం కుంభకోణంలో కూపీ లాగుతున్న ఇడి

షెల్ కంపెనీల వివరాలు రాబుడుతున్న అధికారులు

అమరావతి,సెప్టెంబరు19 (సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. ఢిల్లీలో గత పది రోజులుగా ఈడీ, ఆదాయ పన్ను శాఖ అధికారుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో సిట్ అధికారులు మూడు ఛార్జిషీట్‌లు దాఖలు చేసిన అంశంపై ఆరా తీశారు. కాగా, నాలుగు రోజులు క్రితం ఊఉ అధికారులు విజయవాడ వచ్చి సిట్ అధిపతి రాజశేఖర్ బాబుతో చర్చలు జరిపారు. మూడు ఛార్జిషీట్లు, షెల్ కంపెనీల వివరాలు, సీజ్ చేసిన స్థిర, చరాస్తుల వివరాలను ఊఉ అధికారులు సేకరించారు. ఆ తర్వాత గురువారం నాడు ఏక కాలంలో హైదరాబాద్, చెన్నై, ఢిల్లీలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, సువర్ణ దుర్గ బాటిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలపై దాడులు చేశారు. అలాగే సికింద్రాబాద్ లోని రావు సాహెబ్ బూరుగు మహదేవ్ జ్యువెల్లరీస్ సహా మరో కంపెనీలో ఈడీ అధికారులు శుక్రవారం ఉదయం సోదాలు చేపట్టారు. అంతేకాకుండా, చెన్నైలోని ఞూ మోహన్ లాల్ జ్యువెల్లరీస్ ప్రైవేట్ లిమిటెడ్, ది ఇండియా ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పైనా దాడులు చేశారు. అయితే, ఈ దాడుల్లో హైదరాబాద్ లోని మహదేవ్ జ్యువెల్లరీస్, చెన్నైలోని బంగారం షాపుల్లో కీలక డేటాను ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే కొంతమందికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బ్లాక్ మనీని వైట్‌గా మార్చేందుకు బిల్లులు జారీ చేసి చెల్లింపులు జరిపినట్లు గుర్తించిన ఈడీ అధికారులు.. దానికి సంబంధించిన కీలక డేటాను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రూ.175కోట్ల విలువైన బంగారు నాణేలు ఎవరి కోసం కొనుగోలు చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. స్వాధీనం చేసుకున్న డేటా, బ్యాంక్ లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. పూర్తి నివేదికను ఢిల్లీలో ఉన్న ఉన్నతాధికారులకు పంపించేందుకు కసరత్తు చేస్తున్నారు ఈడీ అధికారులు. నివేదికను పూర్తిస్థాయిలో రూపొందించి పంపే సమయంలో సిట్ ను ఈడీ అధికారులను సంప్రదిస్తున్నారు. మద్యం కుంభకోణంలో కొన్ని లావాదేవీలపై ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ దృష్టి సారించింది. ఈ రోజు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో ఊఉ అధికారులు నివేదికను రూపొందించే పనిలో పడ్డారు. అయితే, ఈడీ దాడులు ప్రారంభం కావడంతో నిన్నంతా తాడేపల్లి ప్యాలెస్‌లో ఆందోళన నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ రోజు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో బెంగళూరుకు వైసీపీ అధినేత జగన్ వెళ్లారని తెలుస్తోంది.



# అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే దొంతి విఫలం

## – నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్



ఖానాపురం , సెప్టెంబర్ 19 (న్యూస్ -9) : ఖానాపురం మండల అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విఫలమయ్యారని నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ నెల రోజులుగా గిరిజనులు, ఇతర రైతులు తీవ్రమైన యూరియా కొరత సమస్యను ఎదుర్కొంటే ఎమ్మెల్యే ముఖం చాటేశారని ఆరోపించారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు బీఆర్ ఎస్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులకే రిబ్బన్లు కట్ చేస్తూ ప్రస్తుత ఎమ్మెల్యే జబ్బలు సరుకుంటున్నారని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఖానాపురం మండల అభివృద్ధి కొరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ఖానాపురం మండల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. అభివృద్ధి నిధులను నిల్వ ఉంచడం జరిగింది. ప్రస్తుత శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆ నిధులను వినియోగించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. నియోజకవర్గంలోనే అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ఖానాపురం మండలానికి కొత్తగా తీసుకొచ్చిన నిధులు ఏమీ లేకపోగా ఉన్న నిధులను కూడా సమగ్రంగా వాడటం లేదన్నారు. గత నెల రోజులుగా గిరిజనులు, గిరిజనేత రైతులు పసిపిల్లలతో వృద్ధులు యూరియా బస్తాల కోసం రైతు వేదికల వద్ద పిఎసిఎస్ సెంటర్ల వద్ద గంటలకు కొద్దిగా క్యూలైన్లో నిలబడి అనేక ఆందోళనలు రాస్తారోకోలు ధర్నాలు చేసిన ఒక్కరోజు కూడా యూరియా సమస్య పైన మండల రైతుల గురించి మాట్లాడకుండా ఎమ్మెల్యే మొఖం చాటేశారన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన ,యూరియా దొరకక పంట దిగుబడి లేక పశువులను మేపుకునే పరిస్థితిలో రైతులు ఉన్న ఒకరోజు కూడా వారిని పరామర్శించే దిక్కులేదన్నారు. ఒక్క రూపాయి నష్టపరిహారం రైతులకు అందించిన దాఖాలాలు లేవని విమర్శించారు. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు రిబ్బన్ కటింగ్ చేస్తున్నాడు తప్ప కొత్తగా మండల అభివృద్ధికి ప్రత్యేకంగా తెచ్చిన నిధులు ఏమి కనబడలేదన్నారు. ఖానాపురం మండలంలోని వివిధ గ్రామాలకు,తండాలకు మంజూరైన బీటీ రోడ్లను, సీసీ రోడ్లను, మెటల్ రోడ్లను,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం నిధులను రద్దుచేసి తన సొంత కాంటాక్ట్ కోసం పనులను మళ్లించుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అభివృద్ధి పనులను కొనసాగించి మండల అభివృద్ధికి ఎమ్మెల్యే పాటుపడాలని కోరారు.

# స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి

## – గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట సెప్టెంబర్ 19 ( సాక్ష్యం న్యూస్ ) : స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ' సేవా పక్షం' కార్యక్రమాలలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం 75 వ బూత్ లో మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని బీజేపీ నాయకులతో కలిసి ఆయన పిచ్చి మొక్కలను తొలగించి,చీపురు పట్టి శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారన్నారూ. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, భూక్యా మైభూ,కోశాధికారి మురికి మనోహర్, కార్యదర్శి మర్రి నాగరాజు,యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి,ఓరుగంటి రాజు, ములుక రాజేష్,ఓదెల అశోక్,సమ్మయ్య, క్రాంతికుమార్, నాగపూరి సాగర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఖ

### తిరుపతి కొండ నడిచి వెళ్లే

# భక్తులకు మార్గమధ్యలో దర్శనము టికెట్స్ ఇవ్వాలి

## – న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



సదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంఆంధ్రప్రదేశ్,తిరుపతి లో తిరుమలకు నడిచి వెంకటేశ్వర స్వామి దర్శనం పొందేందుకు వెళ్లే భక్తులకు మార్గమధ్యంలో దర్శనం టికెట్లు గతంలో ఇచ్చినట్లుగా ఇవ్వాలని భక్తుల ఆందోళన తో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తిరుపతికి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు దేశ విదేశాల నుండి మరియు భారతదేశం నుండి 29 రాష్ట్రాల నుండి భక్తులు రైలు ప్రయాణ మార్గాల ద్వారా తిరుపతికి వచ్చేసరికి సమయం సుమారు ఉదయం 9 గంటలు పడుతుందని ఇట్టి సమయంలో తిరుమల కొండ నడిచి వెళ్లే భక్తులకు అలిపిరి వద్ద మరియు శ్రీవారి మెట్ల మార్గం ముందు ఏర్పాటుచేసిన కౌంటర్లో దర్శనం టికెట్లు అందరికీ అనుకూలంగా దొరుకుటకు అసౌకర్యంగా ఉందని తెలియజేస్తూ ఇట్టి విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకొని దృష్టి పెట్టి భక్తుల యొక్క కోరిక మేరకు గతంలో యధావిధిగా తిరుమల కొండ నడిచే మార్గమధ్యంలో ఏర్పాటుచేసిన దర్శనం టికెట్ల కౌంటర్ ను ఏర్పాటు చేసి నడిచి వెళ్లే భక్తులకు ప్రత్యేక దర్శన మార్గమును ఏర్పాటు చేసి భక్తుల యొక్క విజ్ఞప్తిని గౌరవించి త్వరగా సవరణ చేసి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు కూడా వాళ్ల యొక్క భావాలను, తిరుమలలో ఎదుర్కొంటున్న సమస్యలను టీటీడీ చైర్మన్ మరియు టీటీడీ యంత్రాంగం దృష్టికి తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క తిరుమల భక్తుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పి ఎం సి మెడిటేటర్ మీనా రాధా కాంటెస్టెడ్ మెదక్ పార్లమెంట్ కాన్స్టెన్సీ ఎంపీ జి సాయ గౌడ్ కళాకారుడు సుధాకర్ ల్ క్రీడాకారిని గాయత్రి లక్ష్మి ప్రమీల మరియు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### అల్వాల్ లయోలా అకాడమీలో మిల్లెట్ ఫెస్టివల్‌ను

# ప్రారంభించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



సుచిత్ర సర్కిల్ సెప్టెంబర్ 19 (సాక్ష్యం న్యూస్) అల్వాల్ లయోలా కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి మిల్లెట్ ఫెస్టివల్ ను మంత్రి సీతక్క , మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిరుధాన్యాలపై అవగాహన పొందేందుకు ఈ ఫెస్టివల్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో గ్రామీణ ప్రాంతాల్లో చిరుధాన్యాలు తినేవారు కాబట్టి అంతగా ఇబ్బంది పడలేదని గుర్తు చేశారు .ప్రకృతి నుండి వచ్చేవాటిపై శ్రద్ధ పెడితే ఆయుష్షు ను పెంచుతాయని తెలిపారు. ఈ జనరేషన్ లో అందరూ జంక్ ఫుడ్ కు అలవాటు పడి రోగాలు కొని తెచ్చుకుంటున్నారని మా కాలంలో నాచురల్ ఫుడ్ తినేవారమని అందుకే ఎలాంటి రోగాలు లేకుండా ఉన్నామని తెలిపారు. అందరూ కూడా చిరుధాన్యాలుతో చేసిన వంటకాలు తిని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసినటువంటి మిల్లెట్స్ తో చేసిన వంటకాల స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో లయోలా కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించం.. డీపీఎస్ యాజమాన్యం

## విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణతో వెంటనే బాదితుడుని ఆసుపత్రికి పంపించాము

ఉప్పల్, సెప్టెంబర్ 19 (సాక్ష్యం).... ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారం 20 సంవత్సరాలకు పైగా విద్యా రంగంలో సమాజానికి సేవలందిస్తోందని ఎల్లప్పుడూ విద్యార్థుల భద్రత, శ్రేయస్సు,సమగ్ర అభివృద్ధిని మా అత్యధిక ప్రాధాన్యతగా ఇస్తూ వస్తున్నామని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం స్కూలు యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల పట్ల పాఠశాల కఠినమైన క్రమశిక్షణా విధానాన్ని అమలు చేస్తుందని, పాఠశాలలో ఎలాంటి బెదిరింపు లేదా ర్యాగింగ్‌ను ప్రోత్సహించదని వెల్లడించారు. గత నెల 29న మధ్యాహ్న భోజన సమయంలో కొంతమంది విద్యార్థుల సన్నిహితుల మధ్య జరిగిన సంఘటన పట్ల మేము తీవ్రంగా చింతిస్తున్నామని చెప్పారు. పిల్లల గొడవలను సీసీటీవీలో చూసి వెంటనే చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సిబ్బంది వెంటనే ఆ చిన్నారిని మెడికల్ ఇన్స్పెక్షన్ గదికి తీసుకెల్లి ఆ వెంటననే ప్రథమ చికిత్స అందించి వెంటనే తల్లిదండ్రులకు సమాచారం చేరవేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల సమ్మతితో, పాఠశాలలోని వాహనంలో 30 నిమిషాల్లోనే బాధిత విద్యార్థిని సురక్షితంగా ప్రసాద్ ఆసుపత్రికి తరలించామని పేర్కొన్నారు. తల్లిదండ్రుల నిర్ణయం మేరకు గాయాలకు గురైన విద్యార్థి ని బంజారా హిల్స్‌లోని ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. చికిత్స సమయంలో సీనియర్ పాఠశాల సిబ్బంది అక్కడే ఉన్నారని పేర్కొన్నారు. తరగతి ఉపాధ్యాయుడు ఇన్‌ఛార్జ్ తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ప్రతి అడుగులోనూ వారికి మద్దతు ఇస్తున్నారని వెల్లడించారు.పాఠశాల యాజమాన్యం పోలీసులకు పూర్తి సహకారాన్ని అందించిందన్నారు. ంవిచారణకు మద్దతుగా అన్ని సీసీటీవీ ఫుటేజ్‌లు ఇతర ఆధారాలను అందించడం జరిగిందని తెలిపారు. అదే సమయంలో, మేము కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. సంబంధిత అంతస్తు యొక్క విజిలెన్స్ అధికారిని యాజమాన్యం వెంటనే సస్పెండ్ చేసిందన్నారు. ఆ సమయంలో పాల్గొన్న పిల్లలను సస్పెండ్ చేసి, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చామని తెలిపారు.విషయం యొక్క తీవ్రత దృష్ట్యా బాధ్యుడైన ఓ విద్యార్థిని శాశ్వతంగా బహిష్కరించామని పేర్కొన్నారు. పాఠశాల నాయకత్వం వ్యక్తిగతంగా ఆ కుటుంబాన్ని కలుసుకొని సదరు పిల్లవాడి కోలుకోవడం, శ్రేయస్సు గురించి నిరంతరం సంప్రదిస్తోందన్నారు.. కోలుకునే సమయంలో పిల్లవాడు నేర్చుకోవడంలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకోవడానికి ఆన్‌లైన్ తరగతులు, అదనపు సహాయంతో సహా అవసరమైన అన్ని విద్యా సహాయాన్ని అందించడానికి కూడా మేము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. పిల్లల వారి కుటుంబ సభ్యుల గుర్తింపును సురక్షితంగా ఉంచాలని ఈ విషయంలో ఎటువంటి సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని పాఠశాల వినయంగా అభ్యర్థిస్తోందని పేర్కొన్నారు. ఇది పిల్లల గోప్యత, గౌరవం, భద్రతకు హానికరం, పిల్లల భద్రతా నిబంధనలకు విరుద్ధంగా ఉంటుందన్నారు. పాఠశాలగా ఈ దురదృష్టకర సంఘటన మాకు తీవ్ర బాధను కలిగించిందన్నారు.ఈ సమయంలో మేము బాధిత విద్యార్థికి, కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# తీఖానాపురం ఆసుపత్రిలో వైద్య శిబిరం





ఖానాపురం సెప్టెంబర్ 19 ( సాక్ష్యం న్యూస్ ) : ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి సశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా నర్సంపేట మెడికల్ కాలేజీకి చెందిన డాక్టర్ రవితేజ (జనరల్ ఫిజీషియన్ ) అద్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళలను పరీక్షించి తగిన రక్త పరీక్షలు మందులు అందించీ ఆరోగ్య సూచనలు చేశారు . ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆ సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళల్లో ముఖ్యంగా రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. బలమైన పోషకాహారం తీసుకోవాలని రక్తపోటు, దయాబెటిక్ ఇతర స్త్రీల సంబంధిత ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య , నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, హేమలత, సబిత ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి , హెల్త్ సూపర్వైజర్ దేవిక, మోక్ష మేరీ హరికిషన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**బండమీది మామిడి తండా లో వైద్య శిబిరం :** ఖానాపురం సబ్ సెంటర్ పరిధిలోని బండమీది మామిడి తండా లో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరంతో ఉన్నవారికి (రాపిడ్ డయాగ్నొసిస్ టెస్ట్) డెంగ్యూ, మలేరియా పరీక్షలు చేసి మందులు అందజేశారు. గ్రామంలో దోమలు వృద్ధి చెందకుండా నీరు నిల్వ ఉన్న చోట తిమోఫాస్ అనే ద్రావణాన్ని స్ప్రే చేశారు. ఇండ్లలో పైరిత్రం అనే మందు స్ప్రే చేశారు. దోమలపట్ల జాగ్రత్తగా ఉండాలని చుట్టుపక్కల నీరు నిలవకుండా చూసుకోవాలని డ్రై డే పాటించాలని దోమతెరలు , మెష్ లు వాడాలని వైద్య సిబ్బంది సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద ,హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ,వైద్య సిబ్బంది పరోషిని ,సునీత ,భాస్కర్ అంగన్వాడి టీచర్ ఆశా కార్యకర్తలు విజయ ,సబిత, దేవేంద్ర గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం రోటరీ ఇంటర్నేషనల్ కృషి

## – పుల్కల్ మండల విద్యాధికారి శంకర్











సదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని గొంగ్లూర్ తాండ పాఠశాలలో మంజీరా రోటరీ క్లబ్ సంగారెడ్డి వారు విద్యార్థులకు బ్యాగులు, ప్లేట్లు, గ్లాసులు, వ్రాత సామాగ్రి, మైక్ సెట్ అందించారు. 30 వేల రూపాయల విలువగల వస్తువులను రోటరీ క్లబ్ సభ్యుడు దాత కమలాకర్ రాజు అందించారు. విద్యాభివృద్ధి కోసం రోటరీ క్లబ్ కృషి చేస్తుందని పుల్కల్ మండల విద్యాధికారి శంకర్ తెలిపారు. రోటరీ ఇంటర్నేషనల్ కార్యక్రమాల గురించి మంజీరా రోటరీ క్లబ్ అధ్యక్షులు కిషన్ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా పోలియో లేకుండా కృషి చేసిందని సమాజంలో సేవలు అందించడానికి ఎప్పుడు ముందుంటుందని ఆయన తెలిపారు. సమాజం నుండి మనం ఎంతో పొందుతాం తిరిగి ప్రతి ఒక్కరూ సమాజానికి కొంత నైనా అందించాలని పే బ్యాక్ టు సొసైటీ అని విశ్రాంతి మండల విద్యాధికారి, అడ్వకేట్, మరియు రోటరీ సభ్యులు డి.అంజయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు దినేష్ గోంగులూరు తాండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, శివంపేట్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, సిఆర్పిలు వినయ్, ప్రభాకర్ అమ్మ ఆదర్శ పాఠశాల పాఠశాల చైర్మన్ రేణుక, వి ఏవో, గ్రామ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో యువత భాగస్వామ్యం కావాలి













సదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో ఎన్.ఎస్.ఎస్ విభాగాలు మరియు వృక్షశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో ఈ.పి.టి. ఆర్.ఐ వారి సహకారంతో పర్యావరణ పరిరక్షణపై పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించడమే కాకుండా స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. పర్యావరణంలో సమతుల్యత ఉన్నప్పుడే జీవరాశి మనుగడ సాధ్యమవుతుందని, పర్యావరణాన్ని పరిరక్షించి, భవిష్యత్తు తరాలకి ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించే బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఇందులో భాగంగా యువతలో పర్యావరణం పై అవగాహన కల్పించుటకు ఈ.పి.టి. ఆర్.ఐ వారి సహకారంతో సేవ లో భాగంగా విద్యార్థులకు పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఎస్సే రైటింగ్ పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. అనంతరం పర్యావరణం పై విద్యార్థులకు సరైన అవగాహన కల్పించడానికి కళాశాలలో స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ శ్రమదానము ద్వారా వ్యర్థ పదార్థాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగిందని తెలిపినారు. యువత పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సరియైన అవగాహనను పెంపొందించుకున్నప్పుడే పర్యావరణ సమతుల్యత ఏర్పడి భవిష్యత్తు తరాలు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు . ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధిపతి డాక్టర్ ఎస్.విజయ, ఎన్.ఎస్.ఎస్. అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్న ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దసరా పండుగకు ఊరికి వెళ్లేవారు తప్పనిసరి ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

– సెలవులకు వెళ్లే వారు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పక పాటించవలెను

– నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య




నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 19 (సాక్ష్యం న్యూస్ )

నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య విజయదశమి (దసరా) పండగ సెలవులకు వెళ్లే వారికి పత్రిక ప్రకటన ద్వారా శుక్రవారం ఈ విధంగా తెలియజేశారు. ఉదయం వేళ రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు పూల మొక్కలు, హార్ ఏక్ మాల్ వస్తువు లను విక్రయించే వారి పై " నిఘా" పెట్టండి. రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించండి. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసి రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని ఇంటి కి వచ్చేలా ప్రణాళిక వేసుకొండి. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడుతెలుసుకోవడం మంచిది. ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు "అపరిచితులు" సమా చారం పేరుతో వస్తే నమ్మకుండా ఉండాలనీ చెప్పండి. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చినమ్మి వెళ్లకూడదు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీ దైన వస్తువులు ఇంటి లో ఉంచ కపోవడమే మంచిది (లేదా) బ్యాంక్ లాకర్లో పెట్టుకోవడం మంచిదికాలనీల వారిగా గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండిపోలీస్ శాఖ వారికి అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి. ప్రత్యేకంగా మీ చుట్టు ప్రక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబరు (లేదా) సెల్ ఫోన్ నెంబర్లు మీదగ్గర ఉంచుకోవాలి. బయటకు వెళుతున్న సంగతి సోషల్ మీడియాలో పోస్ట్ చేయరాదు. విద్యుత్ గ్యాస్ లైన్ ఫ్రిడ్జ్ ఆఫ్ చేశారా లేదా గమనించాలి. ఎప్పుడైనా సమాచారం ఇవ్వదలచిన వారు దగ్గరలోని మీ పోలీస్ స్టేషన్ ను సాంప్రదించండి లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోండి అని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య దసరా పండక్కి వెళ్లే వారికి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# నాచారం హెచ్ఎంటి నుంచి హబ్సిగూడ గూడ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేయాలని ఎంపీకి వినతి



**ఉప్పల్, సెప్టెంబర్ 19 (సాక్ష్యం)** నాచారం డివిజన్ బిజెపి అధ్యక్షులు కొమ్మ గళ్ళ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. నాచారం డివిజన్లోని హబ్సిగూడ చౌరస్తా నుంచి హెచ్ఎంటి నగర్ హెచ్డిఎఫ్సి రోడ్డు వరకు ఇరుకు రోడ్డు వలన నిత్యం ట్రాఫిక్ సమస్యలు, ఐఐసి టి ప్రహరి గోడ వలన ఇరుకుగా ఉన్న రోడ్డును రోడ్ వైన్డింగ్ చేయాల్సిందిగా దీనికి ఐఐసీ టి వారితో అలాగే రాష్ట్ర ప్రభుత్వం, ఇతర విభాగాలతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా ఎంపీ కి వివరించారు. నాచారం డివిజన్లో అనేక పాఠశాలలు ఉండడం వల్ల అలాగే ఇండస్ట్రియల్ ఏరియా ఉండడం తో చర్లపల్లి రైల్వే స్టేషన్ కి వెళ్లే ప్రధాన దారి కాబట్టి అనేక ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సుమారు 15 నిమిషాలు కేవలం హెచ్ఎంటి నుంచి హబ్సిగూడ వెళ్లడానికి సమయం పడుతుంది. ఇవన్నీ ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి ఇదివరకు కూడా జిహెచ్ఎంసి వారిని కోరడం జరిగిందని మళ్లీ జిహెచ్ఎంసి అధికారులను ఈ రోడ్డు విషయమై మాట్లాడి పరిష్కారం చేస్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా బిజెపి అధ్యక్షులు రవి నాయక్, డివిజన్ అధ్యక్షులు కుమ్మగల నవీన్ కుమార్ , కంటెస్టెడ్ కార్పొరేటర్ అనిత పద్మా రెడ్డి, మల్కా ప్రకాష్ గారు, రవి కాంత్ నాయుడు, ఉదయ్ కిరణ్ రెడ్డి, బాలకృష్ణ, ఆనందకుమార్, నవీన్ రెడ్డి, వరలక్ష్మి, పవన్ రెడ్డి, పాల్గొన్నారు.

# అంతర్జాతీయంగా న్యాయ శాస్త్ర పాత్ర ప్రతిష్టాత్మకమైనది

– రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి





**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 19 సాక్ష్యం న్యూస్** డిచ్పల్లి తెలంగాణ యూనివర్సిటీలో లా కాలేజీలో శుక్రవారం యునైటెడ్ స్టేట్స్ ఇమ్మిగ్రేషన్ సిస్టం అండ్ ప్రైవేట్ ఇంటర్నేషనల్ లా అనే అంశంపై విస్తృత ఉపన్యాసాన్ని డాక్టర్ జెట్లింగ్ ఎల్లోసా ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఏం యాదగిరి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి ఉన్నతమైన లక్ష్యాలతో మహోన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వక్తలు గ్రామీణ స్థాయి నుండి జీవితాన్ని ప్రారంభించి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం మన అందరికీ గొప్ప ప్రేరణగా నిలిచినారన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయ విద్యార్థులు మహోన్నతంగా ఎదగాలన్నారు. న్యాయ శాస్త్రానికి అంతర్జాతీయంగా గొప్ప గుర్తింపు ఉందని గుర్తు చేసినారు. ప్రధాన వక్తగా డా శ్రీనివాస్ రావు కావేటి, సోలిసిటర్ ఇంగ్లాండ్ మరియు వాల్స్ (న్యూ యర్క్, యునైటెడ్ స్టేట్స్) హాజరై విస్తృతంగా ఉపన్యసించినారు. అంతర్జాతీయంగా భారతీయులకు న్యాయవిభాగంలో గొప్ప గుర్తింపు ఉందన్నారు. ఇటీవల అంతర్జాతీయంగా సాఫ్ట్వేర్ రంగంలో అత్యధిక విడాకులు జరుగుతున్నాయన్నారు. అన్ని రకాల వృత్తుల వారు అంతర్జాతీయంగా వలస వెళుతున్నారన్నారు. వలసల కారణంగా అనేక వివాదాలు తలెత్తుతున్నాయి అన్నారు. వాటిని పరిష్కరించడానికి న్యాయ శాస్త్ర అవగాహన విస్తృతంగా ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా రూల్ ఆఫ్ లా అమలు జరగడంలేదన్నారు. గ్లోబల్ ఇఆర్టి సొల్యూషన్స్ డైరెక్టర్ డా. ఉత్తం మాట్లాడుతూ అంతర్జాతీయంగా అనేకమందికి ప్లేస్మెంట్ అవకాశం ఉందన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయాల విద్యార్థులు కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న రాణి, హెడ్ అండ్ ప్రిన్సిపల్, డాక్టర్ బి. స్రవంతి, బిఓఎస్, డాక్టర్ ఎం. నాగజ్యోతి, లా ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతీ మాత విగ్రహ వార్షికోత్సవం
# సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు పంపిణీ

– అక్కముల్ల లక్ష్మి మైసయ్య యాదవ్



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పాంబండ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీ సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేసి ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎనిమిదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట దాత అక్క మల్ల లక్ష్మీ మైసయ్య ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అక్కముల లక్ష్మి మైసయ్య విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలకు ఎంతగానో సేవలు చేస్తున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమార్, సాధన, శ్రీధర్ రావు, వా మన శర్మ, చేన్న నాయక్, వేణుగోపాల్ రెడ్డి, జగదీశ్వర్, శ్రీవాణి , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వులను పూజించే ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ

– వరంగల్ ఎంపీ డా కడియం కావ్య





**వరంగల్ సెప్టెంబర్ 19( సాక్ష్యం న్యూస్ ) :** పువ్వులను పూజించే తెలంగాణ ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాకతీయ యూనివర్సిటీ బాలికల ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే ఉందన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క-సారక్క, చాకలి ఐలమ్మల ధైర్యసాహసాలు ఓరుగల్లు ప్రతీకలుగా నిలిచాయని గుర్తుచేశారు. విద్యార్థినులు అనుకున్నది సాధించాలంటే క్రమశిక్షణ, కష్టపడి చదవడం అవసరమని ఎంపీ ప్రోత్సహించారు. సోషల్ మీడియా వినియోగం, ఏఐ టెక్నాలజీల పట్ల బాలికలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పరిశీలన

– ఎంపీడీఓ రాజ శ్రీనివాస్





**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 19సాక్ష్యం న్యూస్** కమ్మర్ పల్లి మండలం లోని నాగపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని ఎంపీడీఓ రాజ శ్రీనివాస్ పర్యిలించారు. ఉపాధి హామీ నిధులతో మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణ ప్రగతిని చూసారు. అయన తో పాటు పంచాయతీ కార్యదర్శి కే సంధ్య, సిబ్బంది ఉన్నారు.

# ఆటలలో ప్రతిభను కనబరిచి విశ్వవిద్యాలయానికి గుర్తింపు తెవాలి

– రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి



**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 19 సాక్ష్యం న్యూస్** డిచ్పల్లి తెలంగాణ యూనివర్సిటీ అంతర కళాశాలల కబడ్డీ (పురుషుల) సెలెక్షన్స్ ను శుక్రవారం వర్సిటీ క్రీడా మైదానంలో ప్రారంభించామని డైరెక్టర్ స్పోర్ట్స్ డా. బాలకిషన్ తెలిపారు. ఈ సెలెక్షన్స్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో. యం. యాదగిరి, అతిథులుగా వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రవీణ్ మామిడాల, డా. పున్నయ్య, డైరెక్టర్ పి. ఆర్. ఓ. తదితరులు పాల్గొని సెలెక్షన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి డాక్టర్ ప్రవీణ్ మామిడాల మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి ప్రతీ రోజూ క్రీడా మైదానం లో ప్రాక్టీస్ చేయాలని, క్రీడల ద్వారా వ్యక్తి పరిపూర్ణ వికాసం చెందుతారన్నారు. ముఖ్యఅతిధిగా రిజిస్ట్రార్ ప్రో. ఎం. యాదగిరి మాట్లాడుతూ వర్సిటీ క్రీడలను క్రీడా కారులను ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో క్రీడలకున్న ప్రాధాన్యతలను గుర్తించివర్సిటీ క్రీడా విభాగంలో సౌకర్యాల బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పారు. క్రీడాకారులు ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తూ నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. ఇందులో సెలెక్టైన క్రీడాకారులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ టోర్నమెంట్ 2025 రాణి చెన్నమ్మ యూనివర్సిటీ బెల్గావి కర్ణాటక లో 4 నుండి 7 అక్టోబర్ 2025 లో పాల్గొని సువర్ణ అవకాశం ఉంటుందన్నారు. కావున మంచి ప్రతిభ ప్రదర్శించి యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతులను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, డా. బి. బలమని, అనిల్ కుమార్, మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్. బి. ఆర్. నేత నరేశ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రారంభోత్సవం

**సంగారెడ్డి సెప్టెంబర్ 19( సాక్ష్యం న్యూస్ )** సంగారెడ్డిలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం శనివారం నాడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సెంట్రల్ జోన్ కమిటీ మెంబర్ మిట్టపల్లి రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్. తెలంగాణసెంట్రల్ జోన్ కమిటీ మెంబర్ సాల్మన్ రాజు పాల్గొంటారని ఆయన సూచించారు. అదేవిధంగా పటాన్చెరువు. సంగారెడ్డి. అందోల్. నర్సాపూర్. మెదక్. జహీరాబాద్. నారాయణఖేడ్. తదితర ప్రాంతాలతో పాటు ప్రజలు కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొనాలని ఆయన సూచించారు. పార్టీ కార్యాలయం ఆఫీసు సాయిబాబా మందిరం పక్కన ఉందని ఆయన వెల్లడించారు. అదేవిధంగా జిల్లా కార్యకర్తల సమావేశం కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పార్టీ నాయకులు తప్పకుండా హాజరుకావాలని ఆయన సూచించారు





# సాగు కష్టాల్లో కౌలు రైతులు

– సోయా.. మక్కజొన్న పంటలు వానలతో నష్టపోయాయి

– వరి సాగుపై కూడా తీవ్ర ప్రభావం – ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్











**రాజంపేట, సెప్టెంబర్ 19 సాక్ష్యం న్యూస్** ఆరుగాలం కష్టించి పంటల సాగు చేస్తున్న కౌలు రైతులు వరుస వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోయా, మక్కజొన్న పంటలు ప్రగతి దశలో ఉండగానే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నేలకొరిగి నష్టపోయాయి. పెట్టుబడి మొత్తంగా పోయిందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట మండలంలోని పలు గ్రామాల్లో సోయా సాగుతో పాటు మక్కజొన్న సాగు అధికంగా జరిగింది. అయితే ప్రస్తుత వర్షాల కారణంగా ఇరుపంటలు నీటమునిగిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇక వరి సాగుపై కూడా భారీ వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంది. పొలాలు నీటమునగడంతో వరి పంట తడిసి ముద్దవ్వగా, ధాన్యం పొట్టపగిలే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు నాయకులు మాట్లాడుతూ %-% ఇప్పటికే ఎరువుల కొరత సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఇప్పుడు వరుస వర్షాల కారణంగా మరింత దెబ్బతిన్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతుల్లో భయం నెలకొంది. కామారెడ్డి జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించడంతో పలు మండలాల్లో పంట భూములు నీటమునిగాయి. రైతులు తెలిపారు %-% ఒక ఎకరా వరి సాగుకు కనీసం రూ.25 వేల ఖర్చు అవుతుందని, మక్కజొన్న సాగుకు రూ.22 వేల వరకు, పత్తి సాగుకు రూ.20 వేల వరకు, సోయా సాగుకు రూ.18 వేల వరకు వ్యయం అవుతుందని. కానీ వరుస వర్షాలతో పెట్టుబడి మొత్తం మట్టిలో కలిసిపోయిందని వారు ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో కౌలు రైతులను కూడా ప్రభుత్వం గుర్తించి, ఒక్కో ఎకరాకు కనీసం రూ.30 వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాజంపేట మండల వ్యవసాయ అధికారిని శృతి మాట్లాడుతూ %-% రాజంపేట మండల పరిధిలోని 18 గ్రామాల్లో పంట నష్టం వివరాలను సేకరించామని, ఇప్పటివరకు 14,680 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించామని తెలిపారు.

## మల్లెల పాపయ్య కుంట
# మట్టి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



**దేవరకద్ర సెప్టెంబర్ 19 సాక్ష్యం న్యూస్** దేవరకద్ర మున్సిపాలిటీ లో మల్లెల పాపయ్య కుంట మట్టి రోడ్డు గుంతలు గుంతలు ఉండడం వల్లన వెళ్లే వాహనాలకు చాలా ఇబ్బంది కరంగా మారింది అలాగే రైతులు పొలాలకు వెళ్లాలంటే ఇరువైపులా కంప చెట్లు ఉండడం వలన వచ్చే వాహనాలకు చాలా ఇబ్బందికరంగా అయిన్నది అందుగ్గాను ఒకసారి గమనించి దీని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# సగర్వంగా సూపర్-4కు..

- గ్రూప్-ఏ టాపర్‌గా టీమిండియా
- ఆసియా కప్ 2025లో టీమిండియా హవా
- వరుసగా మూడు మ్యాచ్‌లలో గెలుపు
- ఒమన్ పై 21 పరుగుల తేడాతో విజయం
- ఒమన్ ఓడినా.. అద్భుతమైన ప్రదర్శన




ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా దుమ్మురేపుతోంది. వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచి హ్యాట్రిక్ విక్టరీ నమోదు చేసింది. గ్రూప్-ఏలో భాగంగా ఒమన్‌తో శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 21 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో గ్రూప్-ఏ టాపర్‌గా టీమిండియా సగర్వంగా సూపర్-4కు చేరింది. ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా దుమ్మురేపుతోంది. వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచి హ్యాట్రిక్ విక్టరీ నమోదు చేసింది. గ్రూప్-ఏలో భాగంగా ఒమన్‌తో శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 21 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో గ్రూప్-ఏ టాపర్‌గా టీమిండియా సగర్వంగా సూపర్-4కు చేరింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. సంజూ శాంసన్(45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. అక్షర్ పటేల్(13 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26), తిలక్ వర్మ(18 బంతుల్లో ఫోర్, 2 సిక్సులతో 29) దూకుడుగా ఆడారు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్(2/23), జితేన్(2/33), అమీర్ కలీమ్(2/31) రెండేసి వికెట్లు తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. సంజూ శాంసన్(45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. అక్షర్ పటేల్(13 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26), తిలక్ వర్మ(18 బంతుల్లో ఫోర్, 2 సిక్సులతో 29) దూకుడుగా ఆడారు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్(2/23), జితేన్(2/33), అమీర్ కలీమ్(2/31) రెండేసి వికెట్లు తీసారు.

కాగా టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత బౌలర్‌గా చరిత్రకెక్కాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఒమన్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ ఈ ఫీట్ సాధించాడు.

జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో ఈ మ్యాచ్‌లో ఆడే అవకాశం అందుకున్న అర్ష్‌దీప్ సింగ్.. ఆఖరి ఓవర్‌లో ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లా(1)ను ఔట్ చేసి అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్ల మైలురాయిని పూర్తి చేసుకున్నాడు. 64 మ్యాచ్‌ల్లో అర్ష్‌దీప్ సింగ్ ఈ ఫీట్ సాధించడం గమనార్హం. ఈ జాబితాలో అర్ష్‌దీప్ సింగ్ తర్వాత యుజ్వేంద్ర చాహల్(80 మ్యాచ్‌ల్లో 96 వికెట్లు), హార్దిక్ పాండ్యా(116 మ్యాచ్‌ల్లో 95 వికెట్లు),జస్ప్రీత్ బుమ్రా(72 మ్యాచ్‌ల్లో 92 వికెట్లు), భువనేశ్వర్ కుమార్(87 మ్యాచ్‌లలో 90 వికెట్లు) కొనసాగుతున్నారు.

మరోవైపు ఒమన్ ఓటమిపాలైనా.. ఆ జట్టు ప్రదర్శన ఆకట్టుకుందని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. ఒమన్ కోచ్ సులక్షణ్ కురకర్ణి వల్లే ఆ జట్టు మెరుగైన ప్రదర్శన చేసిందన్నాడు. ఆసియా కప్ 2025లో భాగంగా శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 21 పరుగుల తేడాతో ఒమన్‌ను ఓడించింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన సూర్య.. ఒమన్ జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఒమన్ బ్యాటింగ్ అద్భుతమని కొనియాడాడు.

'తదుపరి మ్యాచ్ నుంచి నేను 11వ స్థానంలో ఆడే ప్రయత్నం చేస్తాను. మొత్తం మీద ఒమన్ అసాధారణమైన క్రికెట్ ఆడింది. వారి ఆట నన్ను బాగా ఆకట్టుకుంది. ఒమన్ కోచ్ సులు సర్(సులక్షణ్ కులకర్ణి) గురించి నాకు తెలుసు. ఆయన వల్లే ఒమన్ జట్టుకు కచ్చితత్వం వచ్చింది. ముఖ్యంగా ఆ జట్టు బ్యాటింగ్ చేసిన తీరు అమోఘం. వారి ఆటను నేను నిజంగా ఆస్వాదించాను. ఎక్కువగా బెంచ్‌పై కూర్చొని ఒక్కసారిగా జట్టు తరఫున బరిలోకి దిగి రాణించడం కొంచెం కష్టం. ఇక్కడ వాతావరణం చాలా ఉక్కపోతగా ఉంది. హార్దిక్ పాండ్యా ఔట్ అయిన విధానం దురదృష్టకరం. కానీ అతన్ని ఆట నుంచి ఏ మాత్రం దూరం చేయలేం. హార్దిక్ బౌలింగ్ చేసిన తీరు అద్భుతం. సూపర్ 4 మ్యాచ్‌లకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.



## సూపర్-4కి లంక, బంగ్లాదేశ్

ఆసియాకప్ 2025 సూపర్-4 జట్లపై స్పష్టత వచ్చింది. గురువారం జరిగిన లీగ్ మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ పై శ్రీలంక 6 వికెట్లతో గెలుపొందింది. దీంతో గ్రూప్-బి నుంచి లంకతోపాటు బంగ్లాదేశ్ సూపర్ -4కి చేరుకుంది. ఇప్పటికే గ్రూప్-ఏ నుంచి ఇండియా, పాకిస్తాన్ లు ఈ దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. అబుధాబిలో జరిగిన ఈమ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 168 పరుగుల భారీ స్కోరు సాధించింది. వెటరన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ స్టన్నింగ్ ఫిఫ్టీ (22 బంతుల్లో 60, 3 ఫోర్లు, 6 సిక్సర్లు) సిక్సర్ల వర్షం కురిపించి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో నువాన్ తుషారకు నాలుగు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ కు దిగిన లంక.. 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 171 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ కుశాల్ మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (52 బంతుల్లో 74 నాటౌట్, 10 ఫోర్లు) తో మెరిసి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్ జాయ్ ఒక వికెట్ తీసి పొదుపుగా బౌలింగ్ చేశాడు. ఈ విజయంతో టోర్నీ నుంచి ఆఫ్ఘాన్ నిష్క్రమించింది. ఇప్పటికే హాంకాంగ్ కూడా నాకౌట్ అయిన సంగతి తెలిసిందే. దీంతో లంకతోపాటు బంగ్లా కూడా సూపర్-4కి అర్హత సాధించాయి.

ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్ కు శుభారంభం దక్కలేదు. రహ్మానుల్లా గుర్బాజ్ (14), సాదిఖుల్లా అటల్ (18) త్వరగానే పెవిలియన్ కు చేశారు. మిడిలార్డర్ కూడా విఫలం కావడంతో ఓ దశలో 79 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దవలో రషీద్ ఖాన్ (24) తో కలిసి నబీ ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడి, జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. చివర్లో సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో ఆఫ్ఘాన్ భారీ స్కోరు సాధించగలిగింది. కాస్త పెద్ద టార్గెట్ తోనే బరిలోకి దిగిన లంకకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఫామ్ లో ఉన్న పతుమ్ నిసాంక (6), కమిల్ మిషార (4) త్వరగా ఔటయ్యారు. ఈ దశలో కుశాల్ పెరీరా (28) తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని మెండిస్ నెలకొల్పాడు. వీరిద్దరూ ఆఫ్ఘాన్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొని, మూడో వికెట్ కు 45 పరుగులు జోడించి, ఇన్నింగ్స్ ను కుదుట పర్చారు. ఆ తర్వాత పెరీరా ఔటైనా, మెండిస్ మాత్రం జోరు తగ్గించలేదు. 40 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. కమిందు మెండిస్ (26 నాటౌట్) తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అబేధ్యమైన ఐదో వికెట్ కు వీరిద్దరూ 52 పరుగులు జోడించడం విశేషం. ఇక ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్ ల్లోనూ గెలిచి, అజేయంగా లంక నిలవడం విశేషం. శనివారం నుంచి సూపర్-4 మ్యాచ్ లు ప్రారంభం అవుతుండగా, తొలి మ్యాచ్ లో బంగ్లాతో లంక తలపడనుంది.

## శతక్కొట్టిన పడిక్కల్, ధ్రువ్ జురెల్!



సొంతగడ్డపై ఆస్ట్రేలియా-ఏతో జరిగిన తొలి అనధికారిక టెస్ట్‌ను భారత్-ఏ డ్రా చేసుకుంది. లక్నో వేదికగా శుక్రవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత-ఏ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. నాలుగు రోజుల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాటర్లు మెరుగైన ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్-ఏ 98 ఓవర్లలో 532/6 స్కోర్ వద్ద డిక్లేర్ ఇచ్చింది. సామ్ కొన్‌స్టాస్(109), జోష్ ఫిలిప్పే(123 నాటౌట్) శతకాలతో రాణించగా.. కాంప్‌బెల్ కెల్లవూ(88), లియామ్ స్కాట్(81), కూపర్ కొన్నొల్లీ(70) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్ష్‌దూబే మూడు వికెట్లు తీయగా.. గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్‌కు ఒక వికెట్ దక్కింది. అనంతరం భారత్-ఏ తొలి 141.1 ఓవర్లలో 531/7 స్కోర్ వద్ద డిక్లేర్డ్ ఇచ్చింది. దేవదత్ పడిక్కల్(150), ధ్రువ్ జురెల్(140) హాఫ్ సెంచరీలతో రాణించగా.. నారయణ జగదీశన్(73), సాయి సుదర్శన్(73) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(8) తీవ్రంగా నిరాశపర్చాడు.

## యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

### విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌లతోటే తాను క్రికెటర్ కావాలనుకున్నానని, టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాలనుకున్నానని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. పసికూన యూఏఈతో పాటు దాయాదీ పాకిస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడాడు. యూఏఈతో మ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సర్, ఫోర్‌గా మలిచిన్ అభిషేక్ 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31 పరుగులతో చిన్నపాటి తుఫాన్ సృష్టించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో షాహీన్ షా అఫ్రిదిని చితక్కొట్టాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను 4, 6గా తరలించాడు. అతని మరుసటి ఓవర్‌లో మరో సిక్స్, బౌండరీ బాదాడు. 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30 పరుగులు చేసి వెనుదిరిగాడు. దాంతో షాహీన్ షా అఫ్రిది ఊపిరి పీల్చుకున్నాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అభిమానులతో పాటు ప్రత్యర్థి ఆటగాళ్లను ఆకట్టుకుంది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా కెరీర్ ప్రారంభించిన అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ మార్గదర్శకంలో విధ్వంసకర బ్యాటర్‌గా మారాడు. అభిషేక్ శర్మకు యువరాజ్ సింగ్ దగ్గరుండి బ్యాటింగ్ మెళకువలు నేర్పించాడు. అతని గైడెన్స్ అభిషేక్ శర్మకు కలిసొచ్చింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడిన అభిషేక్.. ఆ ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి అదరగొడుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అభిషేక్ శర్మ.. తన మెంటార్ యువరాజ్



సింగ్ తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పాడు.'యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్. యువీ పా.. ఒకే ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టడం, భారత్ గెలిచిన ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేయడం నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ క్షణమే టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. యువీ పాను స్ఫూర్తిగా తీసుకొనే తాను క్రికెటర్‌గా ఎదిగాను.'అని ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ తెలిపాడు. అరంగేట్ర టీ20 ప్రపంచకప్ 2007లో ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్ 6 బంతుల్లో 6 సిక్స్‌లు బాదిన సంగతి తెలిసిందే. భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్‌తో పాటు 2011 వన్డే ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా 2011 వరల్డ్ కప్‌లో క్యాన్సర్‌తో పోరాడుతూనే దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో అతను మైదానంలో రక్తపు వాంతులు చేసుకున్నాడు. అయినా వెనకడుగు వేయకుండా టోర్నీలో కొనసాగి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అనంతరం క్యాన్సర్‌కు చికిత్స తీసుకోని కోలుకున్న యువరాజ్ సింగ్.. మునపటిలా ఆడలేకపోయాడు. దాంతో భారత జట్టుకు దూరమై 2019లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

## తరచూ వార్తల్లో నిలుస్తున్న పాండ్య

టీమ్ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే అది తన ఆట పట్ల కాదు. కాంట్రవర్సీలో విషయంలో. కెరీర్‌లో రాణించి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న పాండ్య, క్రికెట్‌తోనే కాదు, వ్యక్తిగత జీవితంతో కూడా వార్తల్లో ఉంటాడు. ఇటీవల నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న తర్వాత, అతడి వ్యక్తిగత జీవితంపై కొత్త రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు




కొడుతున్నాయి. డివోర్స్ తర్వాత హాలీవుడ్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఆమెతో డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ రిలేషన్ కూడా బ్రేక్ అయ్యిందన్న వార్తలు ఇటీవల వచ్చాయి. అయితే పాండ్య, నటాషాకు విడాకులు ఇవ్వకముందే జాస్మిన్‌తో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడా? అన్న కొత్త సందేహాలు తాజాగా పుట్టుకొస్తున్నాయి. దీనికి సోషల్ మీడియాలోని ఓ పోస్టే కారణం. మోడల్ జాస్మిన్ వాలియా ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు. అయితే ఓ యూజర్ ఈ పోస్ట్‌కు చేసిన కామెంట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కామెంట్ ప్రకారం, ఆమె రిలేషన్‌షిప్ దాదాపు రెండు సంవత్సరాలపాటు కొనసాగిందట. అలా అయితే 2024 జూలైలో నటాషా- హార్దిక్ విడాకులు ప్రకటించే కంటే ముందే జాస్మిన్‌తో రిలేషన్ మొదలైందన్న అనుమానం బలపడింది. అయితే ఆ కామెంట్‌ను జాస్మిన్ లైక్ చేయడం దీనికి మరింత బలం చేకూర్చినట్లైంది! దీంతో అభిమానులు ఇది ఓ మౌన అంగీకారమని భావిస్తున్నారు. హార్దిక్-జాస్మిన్ రూమర్స్ కొత్తవి కావు. ముందే వీరిద్దరూ తమతమ గ్రీస్ ట్రిప్‌కు సంబంధించిన ఫోటోలు ఒకే సమయంలో షేర్ చేయడంతో అనుమానాలు మొదలయ్యాయి. తర్వాత దుబాయ్‌లో కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత బీచ్‌లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు, హార్దిక్ మ్యాచ్‌లకు జాస్మిన్ ప్రత్యక్షంగా హాజరై స్టాండ్స్‌లో చీర్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. 2025లో ఐపీఎల్‌లోనూ ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌లకు జాస్మిన్ వాలియా హాజరైంది. అప్పుడు కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. కోల్‌కతాతో మ్యాచ్‌లో ఏకంగా జాస్మిన్ ముంబయి ఇండియన్స్ టీమ్ బస్సులో కనిపించింది. ప్లేయర్ల కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించింది. సాధారణంగా అది కుటుంబ సభ్యులకే కేటాయించిన బస్ అయినా, జాస్మిన్ అందులో ఉండటం డేటింగ్ నిజమే అని అనుకున్నారు. హార్దిక్ పాండ్య- నటాషా స్టాంకోవిక్ 2020లో పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది అగస్త్య అనే కొడుక్కి తల్లిదండ్రులయ్యారు. 2023లో మరోసారి ఉదయపూర్‌లో ఘనంగా పెళ్లి వేడుక నిర్వహించారు. కానీ 2024లో విడాకుల ప్రకటన చేశారు. ఆ సమయానికి వారి మధ్య ఉన్న విభేదాలు కొత్తవేమీ కావని, చాలా కాలం క్రితమే ప్రారంభమయ్యాయని ఇప్పుడు అభిమానులు చర్చిస్తున్నారు. నటాషా - హార్దిక్ విడాకుల తర్వాత, జాస్మిన్ వాలియా రిలేషన్ అంటూ రూమర్స్ బయటకు వచ్చాయి. ఇప్పుడు మరో మోడల్ నటి మహికా శర్మతో కూడా ఆయన పేరు లింక్ అవుతోంది. దీంతో అభిమానుల్లో కొత్త సందేహం మొదలైంది. నటాషా, జాస్మిన్ సంబంధాల మధ్యే ఆయన కొత్త లవ్ స్టోరీ ప్రారంభమైందా అని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే ఈ పుకార్లపై హార్దిక్ ఇప్పటిదాకా ఎటువంటి రియాక్షన్ ఇవ్వలేదు. జాస్మిన్ కూడా ప్రత్యక్షంగా ఏం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో వచ్చే సంకేతాలు మాత్రం అభిమానుల్లో కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. ఇలా క్రికెట్‌తోపాటు హార్దిక్ వ్యక్తిగత జీవితం కాంట్రవర్సీకి గురవుతున్నాడు. ఇది అతడి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేలా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# మన జీవితానికి మనదే బాధ్యత... బైక్, కారు నడిపేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

– 'ట్రాఫిక్ సమ్మిట్ 2025'లో హీరో సాయి దుర్గ తేజ్

ప్రజల్లో రోడ్ రూల్స్ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచటానికి, రోడ్డు ప్రమాదాలను అరికట్టటానికి హైదరాబాద్ పోలీసులు 'ట్రాఫిక్ సమ్మిట్ 2025'ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో సాయి దుర్గ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన పోలీస్ శాఖకు రూ.5 లక్షలు విరాళాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా...

హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ ''నేను ఈ ట్రాఫిక్ మీట్‌కు రావటం వెనుక నా వ్యక్తిగత కారణం కూడా ఉంది. అందరికీ తెలిసిన విషయమే. సెప్టెంబర్ 10, 2021లో నాకు యాక్సిడెంట్ జరిగింది. నేను రెండు వారాల పాటు కోమాలో ఉన్నాను. ఇది అందరికీ సానుభూతి కోసం చెప్పటం లేదు. అందరికీ తెలియాలని చెబుతున్నాను. ఆ రోజు నేను ప్రమాదానికి గురైనప్పుడు ప్రాణాలతో బయటపడటానికి ప్రధాన కారణం..తలకు హెల్మెట్‌ను ధరించటమే. అందువల్లనే నేనీ రోజు ఇక్కడ నిలబడి ఉన్నాను. కాబట్టి బైక్ తోలే ప్రతీ ఒక్కరికీ హెల్మెట్ తప్పకుండా ధరించమని రిక్వెస్ట్ చేస్తున్నాను.

బండి నడిపే ప్రతీ ఒక్కరి కుటుంబ సభ్యుడు, భాగస్వామి తప్పకుండా హెల్మెట్ ధరించేలా చూసుకోవాలి. యాక్సిడెంట్ తర్వాత నా వాయిస్ పోయింది.. చాలా విషయాలు మరచిపోయాను. జీవితంపై ఆశను వదులుకున్నాను. బైక్స్‌ను వేగంగా నడపకండి. అందరికీ అద్భుతమైన జీవితం ఉంది. అందరూ నవ్వుతూ జీవించాలి. మీరు ప్రేమించేవాళ్లు నవ్వుతూ ఉండాలంటే మీరు బైక్ ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే కారు నడిపేవాళ్లు కూడా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. సీట్ బెల్ట్స్ ధరించాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. రూల్స్ పాటించటం వల్ల మీకే కాదు.. మీతో, ఎదురుగా ఉండే తోటి ప్రయాణీకులకు కూడా మంచిది.

నేను బైక్ ప్రమాదానికి గురైనప్పుడు బైక్ నుంచి కిందపడటం మాత్రమే గుర్తుంది. తర్వాత హాస్పిటల్‌లో కళ్లు తెరవటం మాత్రమే గుర్తుంది. ప్రమాదం తర్వాత నాకు బైక్ రైడింగ్ అంటే భయం వచ్చింది. అయితే బైక్ తాళాలను నా చేతికిస్తూ మా అమ్మ ఒక మాట చెప్పింది. 'నా కొడుకు బైక్ రైడింగ్ అంటే భయపడాలని, భయంతోనే బతకాలని నేను కోరుకోవటం లేదు. నువ్వు ఇంటి ముందున్న ఖాళీ ప్రదేశంలో బైక్‌ను నడిపి ధైర్యం వచ్చిన తర్వాతే రోడ్డు పైకి వెళ్లు' అని చెప్పింది. ఆమె చెప్పినట్లు ఇప్పుడు నేను ప్రతీ వారం ఇంటి ముందున్న ఖాళీ ప్రదేశంలో బైక్‌ను నడుపుతున్నాను, అది కూడా హెల్మెట్ ధరించి మాత్రమే.

ఇప్పటికింకా నేను రికవరీ అవుతున్నాను. యాక్సిడెంట్ అయిన తర్వాత నేను మాట్లాడటాన్ని మరచిపోయాను. సెన్సిటివ్ బ్యాలెన్స్ లేకుండా పోయింది.




పెన్ ఎలా పట్టుకోవాలో కూడా మరచిపోయాను. ఓ వాక్యాన్ని రాయటం కూడా తెలియలేదు. ఈ స్టేజ్‌కు రావటానికి చాలా సమయం పట్టింది. ఇంకా రోడ్‌పైకి డ్రైవ్‌కి వెళ్లటానికి సమయం పడుతుంది. నేను తాగను. సాధారణంగా మా స్నేహితులు పార్టీ చేసుకున్నప్పుడు కూడా నేను వాళ్లని సేఫ్‌గా ఇంటికి తీసుకెళ్లటానికి నన్నే పిలిచేవాళ్లు.

నా తోటి స్టార్ హీరోలను కూడా సినిమాల్లో నటించేటప్పుడు కూడా హెల్మెట్స్ ధరించి స్టంట్స్ చేయమని చెబుతాను. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్‌ను గమనిస్తే.. ఆయన సినిమా స్టంట్స్ చేసే సమయంలోనూ హెల్మెట్ ధరించే కనిపిస్తారు. నేను సినిమాల్లో నటించాలని అనుకున్నప్పుడు ప్రతీ సినిమా ఆఫీసుకి వెళ్లి ఫొటోలను ఇచ్చి సినిమాల్లో అవకాశం ఉంటే చెప్పమని రిక్వెస్ట్స్ చేసేవాడిని. ఆ సమయంలో బైక్‌లో ట్రావెల్ చేసేవాడిని. కొన్ని ఆఫీసుల్లో నా ఫొటోలను పడేయటాన్ని కూడా చూశాను. కొన్నిసార్లైతే నా ఫొటోలను అలా పక్కన పడేయకండి, నాకు ఇవ్వండి నేను వేరే ఆఫీసులకు ఇచ్చుకుంటాను అని అడిగి వెనక్కి తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి.

నేను నా మావయ్య(చిరంజీవి, పవన్ కళ్యాణ్) లను వెనక ఎక్కించుకుని ఎప్పుడూ డ్రైవ్ చేయలేదు. ఆ అవకాశం రాలేదు. పవన్ కళ్యాణ్‌గారికి బైక్ రైడింగ్ అంటే చాలా ఇష్టం. అయితే ఆయన బైక్ రైడింగ్ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతుంటారు. టాఫిక్ పోలీసులు మనం గుర్తించని హీరోలనే చెప్పాలి. ఇంట్లో మనం భయం లేకుండా ఉంటున్నామంటే అందుకు కారణం అమ్మ, నాన్న, అక్క..అలా కుటుంబ సభ్యులే. కానీ.. మనం బయటకు ధైర్యంగా వెళుతున్నామంటే కారణం పోలీసులే. వారికి సెల్యూట్ చేయాల్సిందే. ఎందుకంటే వాళ్లు మనకు భయం లేకుండా ఉండేలా ధైర్యాన్ని కలిగిస్తారు. ఏ ప్రాబ్లం వచ్చినా పోలీస్ ఉంటే ఆ ధైర్యమే వేరు. మనకు తెలియకుండానే పోలీసులు మన జీవితాల్లో భాగమైపోయారు. పోలీసులు ఎంతో సమయాన్ని మన కోసం వెచ్చిస్తుంటారు. అలాంటి వాళ్లు బావుండాలని మనం ఎప్పుడూ కోరుకోవాలి. మా తాతగారు కూడా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందినవారే.

నేను ఇన్నేళ్లలో ఒకట్రెండు సార్లు మాత్రమే.. అత్యవసరమైన ట్రాఫిక్ సిగ్నల్స్ దాటాను. సాధారణంగా నేను రూల్స్‌ను ఫాలో అవుతుంటాను. టి హబ్ దగ్గర బైక్ రేసింగ్స్ జరుగుతుంటాయని విన్నాను. నిజానికి నేను అక్కడకు దగ్గరగానే ఉంటాను కానీ.. నేనెప్పుడూ వాటిని గమనించలేదు. నేను బైక్‌ను రేసింగ్స్‌కు వెళ్లేంత వేగంగా నడపను. ఎందుకంటే అమ్మకు సమాధానం చెప్పాలి.. అలాగే తమ్ముడున్నాడు వాడికి సమాధానం చెప్పాలి. నేను అందరికీ చెప్పాలనుకున్న విషయం ఒకటే. మన జీవితానికి మనమే బాధ్యులం. ఎవరూ బాధ్యత వహించరు. తప్పు చేస్తే మనల్నే తిడతారు.

నేను పోలీసులను ఓ రిక్వెస్ట్ చేస్తున్నాను. అదేంటంటే.. సాధారణంగా హెల్మెట్ లేకుండా బైక్ నడిపేవారిని, తాగి బండి నడిపేవారిని పట్టుకుని కౌన్సిలింగ్ ఇచ్చైనా, ఫైన్ వేసైనా వదిలేస్తారు. కానీ అలా కాకుండా ఇంకా ఏదైనా బెటర్‌గా చేస్తే బావుంటుంది. మామూలుగా పిల్లాడు హోంవర్క్ చేయకపోతే టీచర్ కొడతాడనే భయంతో హోంవర్క్ చేస్తాడు. అలాగే హెల్మెట్ ధరించని వాళ్లకి, తాగి బండి నడిపేవాళ్లకి చిన్న పనిష్మెంట్ ఇస్తే బావుంటుంది. ఏది మంచిదో పోలీసులు ఆలోచించాలని కోరుకుంటున్నాను. అలా చేస్తే జీవితాలపై మరింత బాధ్యత పెరుగుతుంది. ఇది నా రిక్వెస్ట్ మాత్రమే'' అన్నారు.




## రిషబ్ శెట్టి, హోంబాలే ఫిల్మ్స్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కాంతార: చాప్టర్ 1' ట్రైలర్ సెప్టెంబర్ 22న రిలీజ్

2022లో విడుదలైన "కాంతార" బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. పాన్-ఇండియా లెవెల్లో భారీగా విజయం సాధించి, కొత్త బంచ్‌మార్క్స్ క్రియేట్ చేసింది. హోంబలే ఫిలింస్‌కి గ్రేట్ మైల్ స్టోన్ గా నిలిచింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్ 1 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కాంతారా: చాప్టర్ 1 కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సంవత్సరంలో బిగ్గెస్ట్ మూవీగా ఈ చిత్రం ఆడియన్స్ ముందుకు రానుంది. కాంతారా: చాప్టర్ 1 ట్రైలర్ 22 సెప్టెంబర్ 2025న మధ్యాహ్నం 12:45 గంటలకు విడుదల అవుతుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు మేకర్స్ సోషల్ మీడియాలో అద్భుతమైన పోస్టర్ షేర్ చేశారు. హోంబలే ఫిలింస్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టలలో కాంతార: చాప్టర్ 1 ఒకటి. ఈ చిత్రానికి బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించగా, అర్వింద్ కాశ్యప్ సినిమాటోగ్రఫీ, వినేశ్ బాంగ్లాన్ ప్రొడక్షన్ డిజైనర్. 2022లో వచ్చిన మాస్టర్‌పీస్ కాంతార విజయన్ని కొనసాగించడంలో హోంబలే ఫిలింస్ ఎలాంటి రాజీ పడలేదు. ఈ చిత్రంలో 500 మంది యోధులు, సుమారు 3,000 మంది ప్రజలు పాల్గొనే ఒక భారీ యుద్ధ సన్నివేశాన్ని రూపొందించారు. జాతీయ, అంతర్జాతీయ నిపుణుల పర్యవేక్షణలో, 25 ఎకరాల పట్టణం నిర్మించి, దాదాపు 45–50 రోజులపాటు ఈ షూటింగ్ జరిగింది. ఇది భారతీయ సినిమా చరిత్రలోనే అతి పెద్ద సన్నివేశాల్లో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కన్నడతో పాటు హిందీ, తెలుగు, మలయాళం, తమిళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం చేరువ కానుంది.

## యాక్షన్ కింగ్ అర్జున్-ఐశ్వర్య రాజేష్ "మఫ్తీ పోలీస్" థ్రిల్లింగ్ టీజర్ లాంచ్

యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వర్య రాజేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న 'మఫ్తీ పోలీస్' చిత్రాన్ని నిర్మాత జి. అరుల్ కుమార్ సమర్పణలో జి.ఎస్. ఆర్ట్స్ నిర్మిస్తోంది. నూతన దర్శకుడు దినేష్ లెట్చుమనన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం పవర్ ఫుల్ టీజర్ లాంచ్ అయ్యింది. క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ టీజర్ థ్రిల్లింగ్ సన్నివేశాలతో అంచనాలను పెంచింది. ఇంటర్నెట్ అంతటా ప్రేక్షకుల నుండి ప్రశంసలను అందుకుంది. 'కొన్నిసార్లు చట్టాన్ని దాటి న్యాయం ఉంటుంది. ఇంకొన్నిసార్లు న్యాయాన్ని దాటి ధర్మం ఉంటుంది. కానీ మొత్తం లెక్కవేసి చూస్తే చివరికి ధర్మమే గెలుస్తుంది' అని అర్జున్ చెప్పిన డైలాగ్ స్టోరీ సెంట్రల్ ఐడియాని ప్రజెంట్ చేస్తోంది. యాక్షన్ కింగ్ అర్జున్ పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. ఐశ్వర్య రాజేష్ ఇంటెన్స్ క్యారెక్టర్



లో ఆకట్టుకున్నారు. ఇన్వెస్టగేషన్ సీన్స్ థ్రిల్లింగ్ వున్నాయి. స్టైలిష్ మేకింగ్‌తో టీజర్ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ అభిరామి, రామ్‌కుమార్, జి.కె. రెడ్డి, పి.ఎల్. తేనప్పన్, లోగు, వేల రామమూర్తి, తంగదురై, ప్రాంక్‌స్టర్ రాహుల్, ఓ.ఎ.కె. సుందర్ తదితరులు నటించారు. శరవణన్ అభిమన్యు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఆశివాగన్ సంగీతం అందిస్తున్నారు. లారెన్స్ కిషోర్ ఎడిటర్. అరుణ్ శంకర్ ఆర్ట్ డైరెక్టర్, యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వర్య రాజేష్ తొలిసారి కలిసి పనిచేస్తున్నందున ఈ చిత్రంపై హ్యూజ్ బజ్ వుంది. ఈ సినిమా టీజర్ కు అద్భుతమైన స్పందన రావడంతో, మేకర్స్ ఇప్పుడు సినిమాను థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమా ఆడియో, ట్రైలర్, ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తారు. ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ఒకేసారి విడుదల కానుంది.



## చార్మింగ్ స్టార్ శర్వా, అభిలాష్ కంకర, UV క్రియేషన్స్, #Sharwa36 హైదరాబాద్‌లో కీలక రేసింగ్ సన్నివేశాలు షూటింగ్

చార్మింగ్ స్టార్ శర్వా తన 36వ మూవీ #Sharwa36 లో స్కిల్డ్ మోటార్ సైకిల్ రేసర్ గా కనిపించబోతున్నారు. అభిలాష్ కంకర దర్శకత్వం లో ప్రతిష్టాత్మక UV క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. శర్వా, టీమ్‌పై రేస్ కు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశాలు సినిమాలో హైలైట్‌గా వుండబోతున్నాయి. ఈరోజు మేకర్స్ శర్వానంద్ పర్సనల్ స్టిల్స్‌ని విడుదల చేశారు. స్టైలిష్ మేకోవర్‌లో శర్వా లుక్స్ అదిరిపోయాయి. శర్వా ఫ్యాషన్ ట్రెండీ క్లాసీ లుక్ లో ఆకట్టుకున్నారు. యూనిక్ క్యారెక్టర్స్ తో ఆకట్టుకునే శర్వా, ఈ చిత్రంలో ఓ ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేస్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఆడ్రినలిన్ రష్‌ని ఇచ్చే స్టంట్స్ తో అదరగొట్టబోతున్నారు. ఈ చిత్రంలో మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రలు పోషించారు. వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ హై-ఎనర్జీ మూవీ మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్ డ్రాప్ లో ఉండబోతోంది. ఈ చిత్రానికి జె యువరాజ్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తూ, ఎక్సయిటింగ్ విజువల్స్ ని అందిస్తున్నారు. గిబ్రాన్ ఈ చిత్రానికి డైనమిక్ సౌండ్‌ట్రాక్‌ను కంపోజ్ చేస్తున్నారు. అనిల్ కుమార్ పి ఎడిటర్‌గా, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్, ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్.

## కల్కి నుంచి దీపికా పదుకొణె అవుట్


కల్కి' 2898 సినిమా సీక్వెల్ నుంచి ప్రముఖ నటి దీపికా పదుకొణెను తొలగిస్తూ చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. కల్కి ఫస్ట్ పార్ట్‌లో కీలక పాత్రలో నటించిన దీపికా రెండో భాగంలో నటించట్లేదని వైజయంతీ మూవీస్ గురువారం



వెల్లడించింది. ఒక ప్రాజెక్ట్‌కు పూర్తి కమిట్‌మెంట్ అవసరమని కానీ దీపికాతో ఆ కమిట్‌మెంట్‌ను కొనసాగించలేకపోయామని నిర్మాణ సంస్థ పేర్కొంది. అయితే దీని వెనుక ఉన్న అసలు కారణాన్ని మాత్రం వైజయంతీ వెల్లడించలేదు. మరోవైపు తన రెమ్యునరేషన్ పెంచాలని రోజుకు కేవలం ఏడు గంటలే పనిచేస్తానని అలాగే తనతో వచ్చే 25 మంది టీమ్‌కు ఫైవ్ స్టార్ వసతులు కావాలని దీపికా డిమాండ్ చేసిందని కొన్ని వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై దీపికా పదుకొణె కానీ ఆమె బృందం కానీ ఇంతవరకు అధికారికంగా స్పందించలేదు. ఈ వివాదంపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చ నడుస్తుండగా.. ఈ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. నాగ్ అశ్విన్ కల్కి సినిమాలోని ఒక వీడియోని ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ.. కృష్ణుడు అశ్వత్థామతో చెప్పిన 'కర్మ నుంచి ఎవరూ తప్పించుకోలేరు, నీ కర్మను నువ్వు అనుభవించాల్సిందే' అని చెప్పే డైలాగ్‌ను షేర్ చేశాడు. దీనికి 'జరిగిన దాన్ని మనం మార్చలేం, కానీ తర్వాత ఏం జరగాలో మనమే నిర్ణయించుకోవచ్చు' అని రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌ను నాగ్ అశ్విన్ దీపికాను ఉద్దేశించే పెట్టారని పలువురు కామెంట్లు పెడుతున్నారు.

## కార్డులు సృష్టిస్తున్న మిరాయ్

యంగ్ హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్‌గా నటించారు. సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఐదు రోజుల్లోనే 100 కోట్ల మార్క్ దాటగా, 7 రోజుల్లో రూ.112.10 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ద్వారా షేర్ చేశారు. తెలుగు సినీ రంగంలో కొత్త ప్రయోగాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. మంచి కంటెంట్‌తో వస్తే హీరో ఎవరన్నది పట్టించుకోకుండా హిట్ చేస్తామని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే 'మిరాయ్'. తేజ సజ్జా హీరోగా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్ పాత్రలో నటించిన ఈ చిత్రం వసూళ్ల పరంగా మాత్రమే కాకుండా, కంటెంట్ పరంగా కూడా ప్రశంసలు అందుకుంది. సైన్స్ ఫిక్షన్, యాక్షన్, భావోద్వేగాల మేళవింపుగా సాగే ఈ కథలో 'మహాబీర్ లామా' పాత్రలో మంచు మనోజ్ కొత్తగా కనిపించగా తేజ సజ్జా మరోసారి తన నటనతో యూత్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని విజువల్స్, కథనం, టెక్నికల్ ప్రెజెంటేషన్‌తో కొత్త రేంజ్‌లో సినిమాను తీర్చిదిద్దాడు. వీఎఫ్ఎక్స్ వర్క్, యాక్షన్ సీక్వెన్సులు హాలీవుడ్ స్థాయిలో ఉండటంతో ప్రేక్షకులు వెండితెరపై మళ్లీ మళ్లీ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్‌తో రాజీ లేకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో రితికా నాయక్ , శ్రియా చరణ్, జగపతిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



## హెవీ ఎంటర్ టైన్ మెంట్ కు చిన్న శాంపిల్ చూపించిన సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం "K-ర్యాంప్" మూవీ టీజర్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "K-ర్యాంప్" టీజర్ రిలీజైంది. ఈ టీజర్ సినిమాలోని హెవీ ఎంటర్ టైన్ మెంట్ కు చిన్న శాంపిల్ చూపించింది. కేరళ బ్యాక్ డ్రాప్ లో ఒక ఎనర్జిటిక్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా ఉండబోతున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. కుమార్ క్యారెక్టర్ లో రిచెస్ట్ చిల్లర్ గయ్ గా కిరణ్ అబ్బవరం చేసిన సందడి, ఫన్ తో టీజర్ ఆకట్టుకుంది. ఫుల్ ఎనర్జీతో యాక్టర్ గా కంప్లీట్ గా ఓపెన్ అప్ అయ్యి కుమార్ క్యారెక్టర్ లో నటించారు కిరణ్ అబ్బవరం. తన స్క్రీన్ ప్రెజెన్స్, బ్యూటీతో కేరళ అమ్మాయి మెర్సీ క్యారెక్టర్ కు హీరోయిన్ యుక్తి తరేజా పర్ఫెక్ట్ గా



సెట్ అయ్యింది. సాయి కుమార్, మురళీధర్ గౌడ్, వెన్నెల కిషోర్, శివన్నారాయణ వంటి యాక్టర్స్ కీ రోల్స్ చేశారు. 'ఇంతమంది చెప్పినా ప్రేమించావంటే నువ్వు డెఫనెట్ గా డెవిల్ గిఫ్టెడ్ చైల్డ్ రా..', 'అరేయ్ నీకు అందరూ చెబుతున్నార్రా బిల్డప్ లు ఎక్కువైనయ్ తగ్గించుకోమని, ఏం చేద్దాం, అవే చేద్దాం..' అనే డైలాగ్స్ టపాసుల్లా పేలాయి. లవ్, రొమాన్స్, యాక్షన్, ఫన్ తో కంప్లీట్ ఎంటర్ టైనర్ గా "K-ర్యాంప్" ఉండబోతున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. ఈ టీజర్ సినిమా మీద మరిన్ని ఎక్స్‌పెక్టేషన్స్ పెంచేస్తోంది. "K-ర్యాంప్" సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756